నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
మంగళవారం
25 మార్చి
2025
పేజీలు 8
గుంటూరు
పల్నాడు

# యరపతినేని అడ్డా..! గురజాల గడ్డ..!!



యరపతినేని.. ఆ పేరు వింటేనే కార్యకర్తలు పులకించిపోతారు. ఆ పేరు లోనే పవర్ ఉంది.. పదవికి వన్నె తేవటంతో పాటు.. పార్టీ పరపతి పెంచటమే యరపతినే. లక్ష్యం.. అధికారంలో ఉన్నా లేకపోయినా తెదేపా నాయకులు, ద్వితీయ శ్రేణి నేతలు, కార్యకర్తలు, గ్రామాల్లో అన్ని వర్గాల ప్రజలకు ఆయన అందుబాటులో ఉంటారనేది ముమ్మాటికి నిజం.. కార్యకర్తలతో పాటు ఉంటే అందరికీ అందుబాటులో ఉంటాడు... ఐదేళ్లపాటు అధికారానికి దూరంగా ఉన్నప్పుడు . వైకాపా నేతలు పెట్టిన ఇబ్బందులు, సృష్టించిన సమస్యలకు ఎదురొడ్డి పోరాడిన మొండి ఘటం యరపతినేని .. అన్ని వర్గాల ప్రజలను చల్లగా చూసే నాయకుడిగా కార్యకర్తలు ఆయనను కొలుస్తారు.. ఆరాధిస్తారు.. అద్వితీయంగా ప్రేమిస్తా రు... ఆయన కోసం ప్రాణాలు తీసుకుని కార్యకర్తలు ఉన్నారనటంలో. ఎలాంటి అతిశయోక్తి లేదు. రాష్ట్ర రాజకీయాల్లో కొంతమంది నేతల పేర్లే కార్యకర్తలకు, నాయకులకు గుర్తొస్తాయి. అందులో యరపతినేని పేరు అగ్ర భాగాన ఉంటుంది... పల్నాడు జిల్లాలోని ప్రతి గ్రామంలో ఆయన భక్తులు, అభిమానులు కో కొల్లలుగా కనిపిస్తారు... గురజాల నియోజకవర్గంలో ఏ గ్రామంలో ఆయన పాదం మోపినా చూస్తానికి వచ్చే కార్యకర్తల్లో 100 మంది ని గుర్తుపెట్టుకుని, మీరు పెట్టి మరి పలకరిస్తారు.. దీంతో కార్యకర్తల ఆనందానికి అవధులు ఉండవు... వెనుకబడిన పల్నాడు జిల్లాలో గురజాల నియోజకవర్గాన్ని తెలుగుదేశం పార్టీకి పెట్టని కోటలా తీర్చిదిద్దారు... గెలుపుకు పొంగి పోరు.. ఓటమికి కుంగిపోని నైజం ఆయన సొంతం.. కార్యకర్తలు పార్టీని వీడి వెళ్లారు... ఆయన్ని వదిలి వెళ్కారు. ఆదివారం దాచేపల్లిలో జరిగిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో ముస్లిం సోదరులు ఆయనను ఘనంగా ఆహ్వానించారు. హజ్ యాత్రకు వెళ్లే ముస్లిం సోదరులకు రూ. లక్ష ఇస్తామని ఆయన చెప్పిన మాటతో మైనార్టీ సోదరుల్లో ఉల్లాసం ఉట్టిపడుతోంది..

- దాచేపల్లి, మేజర్ న్యూస్

- గురజాల పరపతి పించిన యరపతినేని
- సమస్యలకు ఎదురొడ్డి పోరాడే మొండి ఘటం
- సమస్యలు ఎన్ని ఉన్నా కార్యకర్తలే దేవుళ్ళు
- ఊరూరా ఆరాధించే కార్యకర్తలు
- తెదేపాకు పెట్టని కోటలా గురజాల
- కేడర్ కష్టంలో ఉంటే ఎమ్మెల్యే యరపతినేని ఆగలేరు!






నిపేరులోనే పవర్ ఉంది.. రాజకీయాల్లో కొన్ని ప్రాంతాల పేరు విన్నంతనే కొన్ని పార్టీల పేర్లు, కొందరు రాజకీయ నేతల పేర్లు ఠక్కున గుర్తుకు వస్తాయి. ఆ ప్రాంతాల్లో ఆ పార్టీలే కాకుండా ఇతరత్రా పార్టీలు, నేతలు కూడా విజయం సాధించి ఉండవచ్చు. అయినా కూడా ఆ ప్రాంతాల పేర్లు వినిపించినంతనే ఆ ఒక్క పార్టీ, ఆ ఒక్క నేత పేరే జనం మదిలో మెదులుతాయి. అలాంటి ప్రాంతమే గురజాల. పల్నాడు జిల్లాలోని ఈ అసెంబ్లీ నియోజకవర్గం పేరు విన్నంతనే టీడీపీ పేరు, యరపతినేని శ్రీనివాసరావు పేరు ఠక్కున స్ఫురిస్తాయి. గురజాల టీడీపికి కంచుకోట కిందే లెక్క. గురజాల అంటేనే యరపతినేని అడ్డా అన్న మాట రీసౌండ్ ఇచ్చేస్తుంది. ఇలా గురజాల పేరు విన్నంతనే టీడీపీ, యరపతినేని పేర్లే ఎందుకు వినిపిస్తాయంటే అదంతే. అక్కడి కేడర్ పార్టీని వీడి వెళ్లరు. యరపతినేనిని అస్సలు వీడి ఉండలేరు. ఏళ్ల తరబడి ఇదే జరుగుతోంది. 30 ఏళ్ల క్రితం యరపతినేని పాలిటిక్స్ లోకి వస్తే.. 10 ఏళ్లు కాంగ్రెస్, 5 ఏళ్లు వైసీపీ నేతలు అక్కడ ఎమ్మెల్యేలుగా ఉన్నారు. అయినా కూడా గురజాల అంటేనే యరపతినేని తప్పించి వేరే నేత పేరే వినిపించదు. గురజాల ప్రజల్లోకి ఆయన చొచ్చుకు వెళ్లిపోయారు. యరపతినేనిని వారంతా తమ వాడిగా భావిస్తారు. టీడీపీ కేడర్ అయితే మరింతగా ఆయనను ఓన్ చేసుకుంటారు. ఇందుకు కారణం.. పార్టీ కేడర్ ను యరపతినేని కూడా సొంతింటి వారుగానే చూస్తారు. కార్యకర్తకు కష్టం వచ్చిందంటే యరపతినేని మిగతా 3వ పేజీలో




## ప్రజా సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

### అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందిన ప్రతి పిటీషన్ క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ అధికారులకు సూచించారు. సోమవారం కలక్టరేట్ లోని ఎస్.ఆర్.శంకరన్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మీ , సంయుక్త కలెక్టర్ ఏ. భార్గవ్ తేజ, డిప్యూటీ కలెక్టర్ గంగరాజు , డిఆర్ఓ షేక్. ఖాజావలి , ఆర్డిఓ శ్రీనివాస రావు ప్రజల నుండి 231 ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా ప్రజల నుండి అర్జీలు స్వీకరించిన అనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందిన పిటీషన్లను గడువులోపు నాణ్యతగా పరిష్కరించాలన్నారు. మరో 24 గంటల్లో 18 పిటీషన్లు మిగతా 3వ పేజీలో

### మద్యం కుంభకోణంపై లోక్‌సభలో

## ఎంపీ లావు శ్రీకృష్ణ ఫైర్

**నరసరావుపేట, మేజర్ న్యూస్**

లోక్‌సభలో టీడీపీ ఫ్లోర్ లీడర్, నరసరావుపేట ఎంపీ లావు శ్రీ కృష్ణ దేవరాయలు 2025-26 ఆర్థిక బిల్లుపై సోమవారం మాట్లాడారు. భారతదేశ ఆర్థికాభివృద్ధిపై వారి అభిప్రాయాలను వెల్లడించారు. అలాగే ఆంధ్రప్రదేశ్‌లో గత ప్రభుత్వ హయాంలో జరిగిన భారీ మద్యం కుంభకోణాన్ని లోక్‌సభ ముందు ఉంచారు. దేశ ఆర్థిక దృక్పథం, పెట్టుబడి లోపాలపై ఆందోళనలు వ్యక్తం చేశారు. 2030 నాటికి భారతదేశం మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారబోతోందని స్పష్టం చేశారు. స్వీయ ఆదాయ వృద్ధి 16.2% పెరిగి మార్చి 16, 2025 నాటికి రూ. 25.9 లక్షల కోట్లకు చేరుకుందని తెలిపారు. అయితే గత రెండేళ్లుగా రూ.1 లక్ష కోట్ల మేర పెట్టుబడి వ్యయాన్ని (కాపెక్స్) సద్వినియోగం చేసుకోవడంలో ప్రభుత్వం విఫలమైందని, కాబట్టి దీన్ని శాస్త్రీయ పరిశోధన అభివృద్ధికి మళ్లించాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఎంపీ లావు కోరారు. ఆంధ్రప్రదేశ్ లో జరిగిన మద్యం కుంభకోణం ఢిల్లీ కుంభకోణం కంటే అతి పెద్దదని చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఆంధ్రప్రదేశ్ మద్యం కుంభకోణం దేశంలోనే అతి పెద్ద కుంభకోణమని, ఇది ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ కుంభకోణాన్ని మించిపోయిందని ఆరోపించారు. మద్యం కుంభకోణంలో కీలక దశలను ఆయన వివరించారు



**ఉత్పత్తికి ముందే మోసం:**

మద్యనిషేధ వాగ్దానం చేసిన గత ప్రభుత్వం, తమ ఆధీనంలోని మిగతా 3వ పేజీలో

## నరసరావుపేట కోర్టుకు బోరుగడ్డ అనిల్

**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** బోరుగడ్డ అనిల్ ను నరసరావుపేట కోర్టుకు పోలీసులు తీసుకువచ్చారు. బోరుగడ్డ అనిల్పై ఫిరంగిపురం పోలీస్ స్టేషన్లో పెరికల లూర్థయ్య ఫిర్యాదు చేశారు. సోషల్ మీడియాలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన నేపథ్యంలో కేసు నమోదైంది. నరసరావుపేటలోని ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి మేజిస్ట్రేట్ ఎదుట పోలీసులు హాజరపరిచారు. మేజిస్ట్రేట్ ఏప్రిల్ 4 వరకు రిమాండ్ విధించారు.

## కార్మికుడు అదృశ్యం... కేసు నమోదు

**తెనాలి, మేజర్ న్యూస్ :** స్టీలు కంపెనీ కార్మికుడు అదృశ్యమవడంపై కేసు నమోదైంది. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. పట్టణంలోని మారిస్‌పేట రెండు గేట్ల మధ్య ప్రాంతానికి చెందిన 40 ఏళ్ల రాయపూడి నాగరాజు స్టీలు కంపెనీలో పనికి వెళుతుంటాడు. ఈ నెల 21న ఇంటి నుండి వెళ్లి తిరిగి రాలేదు. కుటుంబసభ్యులు గాలించినా ఫలితం లేకపోవడంతో పోలీసులను ఆశ్రయించగా త్రీ టౌన్ పోలీసులు సోమవారం కేసు నమోదు చేశారు.

## స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ అరవింద బాబు



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** నరసరావుపేట పట్టణంలో 25వ వార్డు ఎన్జీవో కాలనీలో గాల కోడెల పార్క్ నందు స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా స్పెషల్ శానిటైజేషన్ డ్రైవ్ నిర్వహించారు ఈ కార్యక్రమానికి నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు పాల్గొని పార్క్ లోని చెత్తను ఉడిచారు విద్యార్థులతో కలిసి ముచ్చటించారు చదువుతోపాటు ఆటలు ఆడాలని చిన్నారులకు సూచించారు ఈ కార్యక్రమంలో టీడీపీ జనసేన బీజేపీ కూటమి నేతలు పాల్గొన్నారు

## దేశ విముక్తి కోసం ప్రాణాలర్పించిన భగత్ సింగ్ లాంటి వీరులకేది గౌరవం



**గుంటూరు మేజర్ న్యూస్ :** దేశాన్ని చీకటి చెరల నుంచి విముక్తి చేసిన భగత్ సింగ్, కొమరం భీమ్, సుభాష్ చంద్రబోస్, అల్లూరి సీతారామరాజు విగ్రహాలకు కనీసం జయంతి ,వర్ధంతి వేడుకలు చేసే పరిస్థితుల్లో విశ్వవిద్యాలయాలు లేవని అఖిలభారత విద్యార్థి సమాఖ్య అధ్యక్షులు పాలం నాసరయ్య ఆందోళన వ్యక్తం చేసారు.సోమవారం మంగళగిరి సమీపంలో ఉన్న ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు ఆ సమావేశాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ విశ్వవిద్యాలయంలో ఉన్న విగ్రహాలు కి శాశ్వత నిచ్చెనలు విద్యుత్ కాంతులు పర్యవేక్షణ లోపించిందని దుయ్యబట్టారు. పర్యవేక్షించే శక్తి లేనప్పుడు విగ్రహాలను తొలగించి మీకు అనుకూలమైన జయంతి వర్ధంతి వేడుకలు జరుపుకోవాలని మాట్లాడారు. లేనిపక్షంలో విద్యార్థులు అందరినీ ఏకం చేసి పోరాటానికి సిద్ధమవుతామని తెలిపారు. కాలే కట్టని అడుగు దున్నే భూమిని అడుగు వీచే గాలిని దేశ స్వాతంత్రంలో వీరు చేసిన త్యాగాలను చెబుతాయి. కానీ స్వాతంత్రం కోసం వారి ప్రాణ త్యాగాలను చేసి మనకు స్వేచ్ఛ గాలిని ఇస్తే మనం మాత్రం వారి చేసిన త్యాగాలను మర్చిపోయి వారిని విస్మరించే పరిస్థితికి వచ్చాం అని అన్నారు.ఈ సమావేశంలో రాజేష్, అఖిల్, వంశీ ,భరత్, తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా పబ్లిక్ అడ్రెస్సింగ్ సిస్టం ప్రారంభం

### ప్రారంభించిన ఈస్ట్ ట్రాఫిక్ సిఐ అశోక్ కుమార్



**గుంటూరు క్రైమ్ మేజర్ న్యూస్ :** జిల్లా ఎస్పీ ఎస్.సతీష్ కుమార్ ఆదేశాల మేరకు గుంటూరు ఈస్ట్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పట్నంబజారులో గల పూలమార్కెట్ కూడలిలో ఏర్పాటు చేసిన పబ్లిక్ అడ్రసింగ్ సిస్టంను ప్రారంభించి, వాహనదారులకు ట్రాఫిక్ నియమ నిబంధనల గురించి సోమవారం ఈస్ట్ ట్రాఫిక్ సీఐ అశోక్ కుమార్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ప్రజలకు ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా ట్రాఫిక్ నియంత్రణలో ట్రాఫిక్ సిగ్నల్స్ తో పాటు పబ్లిక్ అడ్రెస్సింగ్ సిస్టం కూడా ఎంతో ఉపయోగపడుతుంది. పబ్లిక్ అడ్రెస్సింగ్ సిస్టంను ఉపయోగించి ఎప్పటికప్పుడు ట్రాఫిక్ హెచ్చరికలు జారీ చేయడం, ట్రాఫిక్ సిగ్నల్ సమాచారం, అత్యవసర ట్రాఫిక్ డైవర్షన్లు, రోడ్డు ప్రమాదాలు, ట్రాఫిక్ జామ్ గురించి, ట్రాఫిక్ నియంత్రణ కొరకు రోడ్లు మూసివేసిన సమాచారం, ట్రాఫిక్ నియమాల గురించి ప్రజలకు తెలియపరచడం, ఏవైనా అత్యవసర పరిస్థితులు గురించి వాహనదారులకు, ప్రజలకు తెలియపరచడానికి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ పబ్లిక్ అడ్రసింగ్ సిస్టం ద్వారా ఒకేసారి ఎక్కువ సంఖ్యలోని వాహనదారులకు తక్షణ హెచ్చరికలు లేదా సూచనలు ఇవ్వడానికి, అదేవిధంగా వాహనదారులకు అవగాహన కల్పించడానికి, ఏదైనా సంఘటన జరిగినప్పుడు వేగంగా స్పందించడానికి అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రవీంద్రబాబు, ట్రాఫిక్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# కారుణ్య నియామక ఉత్తర్వులు అందజేత



**గుంటూరు, మేజర్ న్యూస్ :** సోమవారం కలెక్టరేట్ లోని ఎస్.ఆర్.శంకరన్ సమావేశ మందిరంలో జరిగిన కార్యక్రమంలో గుంటూరు జిల్లా రోడ్డు రవాణా సంస్థలో విధులు నిర్వహిస్తూ మరణించిన వారి కుటుంబ సభ్యులు 13 మందికి గ్రామ / వార్డు సచివాలయాల్లో, ప్రిజన్ శాఖలో, అలాగే 9 మందికి జిల్లా పంచాయితీ శాఖలో నలుగురికి జూనియర్ అసిస్టెంట్లుగా , ఐదుగురుకి బిల్ కలెక్టర్లుగా కారుణ్య నియామకపు ఉత్తర్వులను జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ సంయుక్త కలెక్టర్ ఏ భార్గవ్ తేజ తో కలసి అందించారు. నిబంధనల మేరకు వారికి కేటాయించిన శాఖలలో డ్యూటీకి రిపోర్ట్ చేయాలని జిల్లా కలెక్టర్ వారికి సూచించారు. కారుణ్య నియామకం పొందిన అభ్యర్థులు ఉద్యోగ బాధ్యతతో పాటు కుటుంబ సభ్యుల బాధ్యతను సక్రమంగా నిర్వర్తించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఖాజావాలి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ గంగరాజు, జెడ్పి సిఇఓ జ్యోతిబసు, డీఆర్డిఏ, డ్వామా, హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్లు విజయలక్ష్మీ, శంకర్, ప్రసాద్, డిపిఓ బి.వి.నాగ సాయి కుమార్, ఎస్.ఈ పంచాయితీ రాజ్ బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# లావు శ్రీ కృష్ణదేవరాయలుపై విడదల రజినీ వ్యాఖ్యలకు ఖండన

**ఆంధ్రప్రదేశ్ ముస్లిం చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు షేక్ నాగూర్**

**నకరికల్లు, మేజర్ న్యూస్ :** నిజాయితీకి మారుపేరు,అభివృద్ధికి చిరునామా లావు శ్రీ కృష్ణదేవరాయలు గురించి మాజీ మంత్రి విడదల రజిని చేసిన తప్పుడు వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన ఆంధ్రప్రదేశ్ ముస్లిం చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు షేక్ నాగూర్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాల్లో కొంతమంది వస్తూ ఉంటారు పోతూ ఉంటారు. కానీ చిరస్థాయిగా నిలిచేది కొందరే. అలాంటి వారిలో మొట్టమొదటిగా ఉండే రాజకీయ నాయకులు నరసరావుపేట పార్లమెంటు సభ్యులు లావు శ్రీ కృష్ణదేవరాయలు అని ఆయన పేర్కొన్నారు.గత ప్రభుత్వం నుండి ఇదే నియోజకవర్గంలో పార్లమెంటు సభ్యులుగా ఉన్నప్పుడు విడుదల రజిని కనీసం చిలకలూరిపేట నియోజకవర్గంలో ఆయన బ్యానర్ కూడా లేకుండా చేసిన నీచమైన చరిత్ర నీది అని ఆయన గుర్తు చేశారు. అప్పటినుండే ఆయన మీద ఎప్పటికప్పుడు విషం కక్కుతున్నది రజిని అని ఆయన అన్నారు ఇక విడదల రజిని మాటలను పరిశీలిస్తే ఆమె తప్పు చేసానని ఒప్పుకున్నారు.కాకపోతే ఎం.పి నన్ను కాపాడలేదని విమర్శిస్తున్నట్లు చాలా స్పష్టంగా అర్థమవుతుందని అన్నారు.అంతేకాక ఒక మనిషి తన బుద్దిని బట్టి మాట్లాడుతుంటడం సహజం ఆ సహజత్వంతోనే మాజీ మంత్రి తన వక్ర బుద్దిని బయట పెట్టుకున్నారు. ఇక లావు శ్రీ కృష్ణదేవరాయలు పార్టీలకతీతంగా ఆపదలో ఉన్న వారికి సహాయం చేస్తు,అభివృద్ధి పనులు చేస్తూ ప్రజల హృదయాలలో నిలిచారు.ఇది ఓర్చలేని మాజీమంత్రి ఆయనపై నిందలు వేస్తున్నారు. మాజీ మంత్రి వారు మీరు చేస్తున్నది ఎట్లా ఉందంటే సూర్యునిపై ఉమ్మి వేయాలనే పిచ్చి ఆలోచనలా ఉంది.ప్రజలకు కూడా అర్థమయ్యింది మిమ్మల్ని ఒకసారి గెలిపించి చాలా పెద్ద తప్పు చేసారని.ఇప్పుడు మంచివారైన ఎం.పి వారిపై నిందలు వేసి మీ రాజకీయ జీవితానికి మీరే మంగళం పాడుకుంటున్నారు. ఇప్పటికైనా చేసిన తప్పులకు లావు శ్రీ కృష్ణ దేవరాయల వారిని మరియు ప్రజలను క్షమాపణలు కోరి మంచిగా మారి ప్రజలకు సేవ చేస్తే మీకు రాజకీయ భవిష్యత్తు ఉంటుంది లేకపోతే మీ భవిష్యత్తు శూన్యమే అని హితబోధ చేసారు.

# ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు శాశ్వత పరిష్కారం చూపాలి..



**గుంటూరు రూరల్ మేజర్ న్యూస్ :** ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు శాశ్వత పరిష్కారం చూపాలని, ఆర్డినెన్స్ కాకుండా చట్టం చేయాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఉసురు పాటి బ్రహ్మయ్య మాదిగ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గుంటూరు ఆంధ్ర క్రిస్టియన్ కళాశాల ఎదురుగా ఉన్న అంబేద్కర్ భవన్ లో సోమవారం విలేకర్ల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా బ్రహ్మయ్య మాదిగ హాజరై మాట్లాడుతూ..ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు శాశ్వత పరిష్కారం చూపాలని ఆర్డినెన్సు కాకుండా చట్టం చేయాలనీ, తాత్కాలిక పరిష్కార ఆర్డినెన్సు జిఓ రూపకల్పనపై ప్రభుత్వం ఆలోచనను విరమించుకోవాలని సూచించారు. శాసన మండలిలో కూడ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి ఆమోదింపజేసి ఎస్సీ వర్గీకరణ చట్టం చేయాలని, దానికీ విరుద్ధంగా శాసనమండలిలో వర్గీకరణ బిల్లు చర్చకు పెట్టకుండా వెనక్కి తీసుకోవడం అన్యాయమన్నారు.వెంటనే ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి మండలిలో కూడ చర్చించి వర్గీకరణ బిల్లు ఆమోదింపజేయాలని డిమాండ్ చేశారు. అన్ని రాజకీయ పార్టీలు వర్గీకరణ బిల్లుకు మద్దతు తెలపి, రోస్టర్ విధానాన్ని పునం సమీక్షించాలని, అత్యంత వెనుక బడిన మరియు వెనుక బడిన వర్గాలకు మాత్రమే రోస్టర్ విధానంలో లబ్ధి చేకూర్చాలన్నారు. అలా కాకుండ రోస్టర్ విధానంలో అభివృద్ధి చెందిన మాల సామాజిక వర్గానికి లబ్ధిచేకూర్చడం కోసం గ్రూప్-3లో అత్యంత వెనుకబడిన 5లక్షలు మంది వున్న ఆదిఆంధ్ర లాంటి ఉప కులాన్ని కలపడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. ఏడు దశాబ్దాలుగా రిజర్వేషన్ ఫలాలను అధికంగా అనుభవించి అభివృద్ధి చెందిన మాల సామాజిక వర్గాన్ని ప్రత్యేక గ్రూపుగా ఏర్పాటు చేయవలసిన అవసరం ఉందన్నారు. సుప్రీం కోర్టు చారిత్రాత్మక తీర్పు నేపథ్యంలో శాసనసభలో రిజర్వేషన్ల వర్గీకరణ తీర్మానాన్ని ఆమోదింపజేసిన ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. గతంలో చంద్రబాబు నాయుడు హయాంలో తీసుకొచ్చిన ఆర్డినెన్సును సుప్రీంకోర్టు కొట్టివేసిన సందర్భాన్ని గుర్తు చేస్తూ, మళ్ళీ ఆర్డినెన్సు అంటే అది శాశ్వత పరిష్కారం కాదని , చట్టం తీసుకొచ్చి శాశ్వత పరిష్కారం చేయాలనీ విజ్ఞప్తి చేశారు. రోస్టర్ విధానాన్ని పూన: సమీక్షించాలని రెండు లక్షల లోపు వున్న రేల్లి కులాలకు ప్రత్యేక గ్రూపు ఏర్పాటు చేసిన కమీషన్ షుమారు ఐదు లక్షల మంది ఉన్న ఆదిఆంధ్ర మొదలగు కులాలకు ప్రత్యేక గ్రూపు ఏర్పాటు చేయకుండా వారిని అభివృద్ధి చెందిన మాల గ్రూపులో కలపడం అంటే రోస్టర్ విధానంలో మాల సామాజిక వర్గానికి చట్ట వ్యతిరేకంగా మేలు చేయాలనీ రాష్ట్ర ప్రభుత్వం కుట్ర చేస్తున్నట్లు గుర్తు చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు ఏటుకూరి విజయ్ కుమార్ ,గుండాల ఆనంద్, కారుమురి బెర్నార్డ్, కామిసేట్టి వెంకటరావు, స్టేట్ లీగల్ సేల్ కన్వీనర్ చిలువూరి నాగరాజు, గుంటూరు, పల్నాడు జిల్లాల ఇన్చార్జ్ లు కొమరాల శ్రీనివాస్, రెడ్డిబోయిన ప్రసన్న కుమార్, జిల్లా అధ్యక్షులు కిన్నెర నాగరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి వలేటి భూషణం ,పల్నాడు జిల్లా కో కన్వీనర్ గుండాల నగేష్, గుంటూరు రూరల్ మండల అధ్యక్షులు సిద్దేల ఇశ్రాయేలు , తుళ్ళూరు మండల అధ్యక్షులు శుద్ధపల్లి కోటేశ్వరరావు, ఎమ్మార్పీఎస్ నాయకులు సుధర్, కాకుమాను శేఖర్, విజయ్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## మాచవరంలో ప్రజా వేదికకు రెండు అర్జీలు - తహశీల్దార్ నాగమల్లేశ్వరరావు



**మాచవరం, మేజర్ న్యూస్ :** మాచవరం తహసిల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావేదికకు రెండు అర్జీలు అందాయని తహసిల్దార్ నాగమల్లేశ్వరరావు తెలిపారు ఈ రెండు అర్జీలు కూడా ల్యాండ్ కు సంబంధించి అందాయని వెంటనే సంబంధిత అధికారుల ద్వారా వీటిని వెంటనే పరిష్కరిస్తామన్నారు . రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరు ఈ కేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలని తాసిల్దార్ నాగమల్లేశ్వరరావు సూచించారు కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆయా రేషన్ దుకాణాల్లో ఈ కేవైసీ చేయించుకోవాలన్నారు ఈ కేవైసీ అప్డేట్ కాకపోతే రేషన్ సకాలంలో అందదని రేషన్ కార్డులో ఉన్న ప్రతి ఒక్క లబ్ధిదారులు పీకేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలని కోరారు తాసిల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావేదిక కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సాయుధ దళాల పతాక దినోత్సవానికి విరాళాలు అందజేత



**గుంటూరు, మేజర్ న్యూస్ :** గుంటూరు జిల్లా పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ స్వయం సహాయక బృందాల నుండి పీడీ మెప్మా వి.విజయలక్ష్మి సాయుధ దళాల పతాక దినోత్సవం 2024 నిధికి విరాళాల నిమిత్తం సేకరించిన మొత్తం రూ. 2,05,197/- (అక్షరాల రెండు లక్షల ఐదు వేల నూట తొంబై ఏడు రూపాయులు మాత్రమే) చెక్కును సోమవారం కలక్టరేట్ లోని ఎస్.ఆర్.శంకరన్ సమావేశ మందిరంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి, సంయుక్త కలెక్టర్ ఏ. భార్గవ్ తేజ చేతుల మీదుగా గుంటూరు జిల్లా సైనిక సంక్షేమ అధికారిణి ఆర్ గుణ షీలా కు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సాయుధ దళాల పతాక దినోత్సవ నిధికి అధిక మొత్తంలో విరాళాలు సేకరించిన పీడీ మెప్మా వి.విజయలక్ష్మి ని జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ షేక్. ఖాజావలి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ గంగరాజు, జెడ్పి సిఇఓ జ్యోతిబసు, డీఆర్డిఏ, డ్వామా, హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్లు విజయలక్ష్మి, శంకర్, ప్రసాద్, డిపిఓ బి.వి.నాగ సాయి కుమార్, ఎస్.ఈ పంచాయితీ రాజ్ బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎన్‌యు ఇంజనీరింగ్ కళాశాలలో మైక్రోసాఫ్ట్ ఏఐ స్కిల్స్ వర్క్ షాప్




**ఏ ఎన్ యు / పెదకాకాని మేజర్ న్యూస్ :** ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాలలోని ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ వారి ఆధ్వర్యంలో మైక్రోసాఫ్ట్ ఏఐ స్కిల్స్ మూడు రోజుల వర్క్ షాప్ నిర్వహించారు. చివరి రోజు డైట్ మెన్ ఆడిటోరియంలోని మెయిన్ హాలులో జనరేటివ్ ఏఐ ఫర్ యూత్ అనే అంశంపై కినోట్ స్పీకర్ అయిన సుభా కర్ శర్మ ( ఏ ఐ కార్పొరేట్ ట్రైనర్ కో సొల్యూషన్స్) ఆన్లైన్లో ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది. హగ్గింగ్ ఫేసెస్, ఇమేజ్ క్యాప్షన్ యూజింగ్ బ్లిప్ ,హలో వరల్డ్ ఆఫ్ జనరేటివ్ ఏఐ ,ప్రాంక్ ఇంజనీరింగ్, ఎల్.ఎల్.ఎమ్ చాట్ బోట్, రాగ్ సిస్టం, ఎజేనిటిక్ ఏఐ , ఓలామా అండ్ లాంగ్ చైన్ అనే అంశాలపై విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కలిగించారు. వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కే.గంగాధర్ మాట్లాడుతూ ఎలాంటి వర్క్ షాప్స్ మరిన్ని రానున్న రోజుల్లో నిర్వహిస్తామన్నారు . హాండ్స్ ఆన్ ట్రైనింగ్ వర్క్ షాప్ కూడా నిర్వహిస్తామని తెలిపి హాజరైన విద్యార్థిని విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందజేశారు. ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ వర్క్ షాప్ కన్వీనర్ డాక్టర్ తౌ సిఫ్ అహ్మద్ మాట్లాడుతూ ప్రతి అంశం పైన మూడు రోజులకు గాను మూడు సర్టిఫికెట్స్ కో యింగ్ సొల్యూషన్స్, మైక్రోసాఫ్ట్ తరఫున మూడు రోజులకు గాను మూడు సర్టిఫికెట్స్,మైక్రో సాఫ్ట్ బ్యాడ్జెస్ హాజరైన విద్యార్థిని విద్యార్థులకు లభిస్తాయని తెలిపారు. ఈ మూడు రోజుల వర్క్ షాప్ గోయింగ్ సొల్యూషన్స్ మైక్రోసాఫ్ట్ మరియు గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ వారు సంయుక్తంగా నిర్వహించారని తెలిపారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ రత్న శిలామణి, రిజిస్టర్ ప్రొఫెసర్ సింహాచలం, ప్రిన్సిపల్ ప్రొఫెసర్ పి. సిద్దయ్య ,అసిస్టెంట్ ప్రిన్సిపల్స్ డాక్టర్ రామ్ గోపికృష్ణ ,డాక్టర్ బి.చంద్రమౌళి,వర్క్ షాప్ కో కన్వీనర్స్ డాక్టర్ కే.చైతన్య, డాక్టర్ యు. సతీష్ కుమార్ ,డాక్టర్ కే లావణ్య, డాక్టర్ బి.అఖిలజాన్, డాక్టర్ ఎం వి.ఉమామహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# అర్జీల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

## పిజిఆర్ఎస్ "మీ కోసం"లో ప్రజల నుంచి 105 అర్జీలు స్వీకరించాం - జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేది క'లో వచ్చే అర్జీల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి బాధ్యతతో పని చేయాలని జిల్లా కలెక్టర్ పి అరుణ్ బాబు ఆదేశించారు. కలెక్టరేట్ లో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని ప్రజల నుంచి 105 అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తో పాటు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్, డిఆర్ఓ, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. వచ్చిన అర్జీలను ఆయా శాఖల అధికారులు సత్వరం పరిష్కరించేలా ప్రత్యేక శ్రద్ధ చూపాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 'ప్రజా సమస్యల పరి ష్కార వేదిక'లో వచ్చే ప్రతి అర్జీకి అర్ధవంతమైన సమాధానం ఇస్తూ త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.



# వేమవరం గ్రామంలో ఉపాధి హామీ గ్రామసభ

**మాచవరం మేజర్ న్యూస్ :** మాచవరం మండలం వేమవరం గ్రామంలో సోమవారం గ్రామ సచివాలయంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం గ్రామసభ నిర్వహించారు ఈ సందర్భంగా ఉపాధి హామీ ఎపిఓ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మార్చి 2023 నుండి ఏప్రిల్ 2024 వరకు వేమవరం గ్రామంలో 53, 07,100 ఉపాధి హామీ పనులకు ఖర్చు చేశామన్నారు ఉపాధి హామీ పనుల్లోఎటువంటి అవకతవకలు జరిగిన ప్రజలు నేరుగా గ్రామ సభ దృష్టికి తీసుకురావచ్చునని ఏపీఓ వెంకటేశ్వర్లు అన్నారు ఈ కార్యక్రమంలో డిస్టిక్ రిసోర్స్ పర్సన్ కీమా నాయక్ పంచాయతీ కార్యదర్శి ఉషారాణి మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ఆనందరావు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# యరపతినేని అడ్డా !.. గురజాల గడ్డ..!!

(మొదటి పేజీ తరువాయి)

అక్కడ ప్రత్యక్షమవుతారు. ఇంకా చెప్పాలంటే కార్యకర్తకు కష్టం వచ్చిందంటే యరపతినేని ఆగలేరు. ఈ మాట నిజమేనన్నట్లుగా ఇటీవలే ఓ ఘటన జరిగింది. గురజాల పట్టణం 13వ వార్డుకు చెందిన షేక్ సుభాని ఏళ్ల తరబడి టీడీపీ కార్యకర్తగా కొనసాగుతున్నారు. ఇటీవలే ఆయన గుండెపోటుతో మరణించారు. ఈ మరణంపై సమాచారం అందుకున్న యరపతినేని తన కుమారుడు నిఖిల్ ను వేంటేసుకుని సుభానీ కుబుంబాన్నిపరామర్శించారు. ఈ సందర్భంగా సుభానీ ఫ్యామిలీ ఎంత కష్టంలో ఉందో యరపతినేని గుర్తించారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా సుభానీ తన ఇంటిని తాకట్టు పెట్టి అప్పు తెచ్చారట. అది తీర్చకుండానే ఆయన చనిపోయారు. ఇది తెలుసుకుని యరపతినేని చలించిపోయారు. ఇంకేం ఆలోచించకుండా..సుభానీ చేసిన అప్పు రూ.3 లక్షలను తాను చెల్లించి సదరు ఇంటిని తాకట్టు నుంచి విడిపించారు. తన ఫ్యామిలీ పట్ల యరపతినేని చూపించిన ప్రేమకు సుభానీ సతీమణి ఫాతిమా కృతజ్ఞతలు తెలిపారు. 2019 అసెంబ్లీ ఎన్నికల్లో గురజాల నుంచి ఆయన ఓటమిని చవిచూసినా మొక్కవోలు దీక్షతో క్యాడర్ను కదిలించి వైకాపా పై అలుపెరగని పోరాటం చేశారు. నిత్యం ప్రతి గ్రామంలో కార్యకర్తలకు అందుబాటులో ఉన్నారు. నాడు అధికారంలో ఉన్న వైకాపా ఎన్ని సమస్యలు సృష్టించినా నిత్యం ఏదో ఒక గ్రామంలో ఉంటూ కార్యకర్తల కష్ట సుఖాల్లో భాగస్వామి అయ్యారు. ఇదే 2024 అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన భారీ విజయానికి దోహదపడింది. అధికారంలోకి వచ్చి 10 నెలలు అవుతోంది. ఈ కొద్ది కాలంలోనే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన శ్రీకారం చుట్టారు.

# ప్రజా సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

(మొదటి పేజీ తరువాయి)

గడువు ముగిసి బియాండ్ ఎస్ఎల్ఏ లోకి వెళ్ళే అవకాశం ఉన్నందున సోమవారం సాయంత్రం లోపు పరిష్కరించాలన్నారు. ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి నాణ్యతగా పరిష్కరించాలన్నారు. శాఖల వారీగా పెండింగ్ దరఖాస్తులను జిల్లా సంయుక్త కలెక్టర్ ఏ. భార్గవ్ తేజ సమీక్షించి సూచనలు చేసారు. ఫిర్యాదుల పరిష్కారాన్ని నిర్ణీత గడువు లోపు ఎట్టి పరిస్తితుల్లోను పరిష్కరించాల్సి వుందన్నారు. కోర్టు కేసులకు సంబంధించి సమీక్షిస్తూ గౌరవ కోర్టులకు ఎప్పటికప్పుడు కౌంటర్లు దాఖలు పరచాలన్నారు. ఎలాంటి పరిస్థితుల్లో కేసు కంటెమ్ట్ వరకు వెళ్ళకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జెడ్పి సిఇఓ జ్యోతిబసు, డీఆర్డిఏ, డ్వామా, హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్లు విజయలక్ష్మి, శంకర్, ప్రసాద్, డిపిఓ బి.వి.నాగ సాయి కుమార్, ఎస్.ఈ పంచాయితీ రాజ్ బ్రహ్మయ్య, ఆరోగ్య శ్రీ జిల్లా కో ఆర్డినేటర్ విజయ్ ప్రకాశ్, ఎల్‌డిఎం మహిపాల్ రెడ్డి తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# మద్యం కుంభకోణంపై లోక్‌సభలో ఎంపీ లావు శ్రీకృష్ణ ఫైర్

(మొదటి పేజీ తరువాయి)

సంస్థల ద్వారా మద్యం వ్యాపారాన్ని పూర్తిగా నియంత్రించి ప్రజలను మోసగించింది. నంద్యాలలోని ఎస్పివై ఆగ్రో ఇండస్ట్రీస్ లాంటి ప్రముఖ డిస్టిలరీలను బలవంతంగా తీసుకుని.. కొత్త బినామీ డిస్టిలరీలను ఏర్పాటు చేశారు. తక్కువ నాణ్యత కలిగిన మద్యాన్ని ఉత్పత్తి చేయించి, వేల కోట్ల రూపాయలు అధికార పార్టీ అనుబంధ వ్యాపారస్తుల చేతికి వెళ్లేలా చేశారు అని ఆరోపించారు.

**ఉత్పత్తి స్థాయిలో అవినీతి**

20 మంది ప్రైవేట్ ఐఎమ్ఎఫ్ఎల్ లను డిస్టిలరీలు అక్రమంగా ప్రభుత్వ నియంత్రణలోకి తీసుకుని, 60% ఉత్పత్తి సామర్థ్యాన్ని కొత్తగానే ఏర్పాటైన కంపెనీలకు అప్పగించారు. 2019-2024 మధ్య 38 కొత్త బ్రాండ్లు ప్రవేశపెట్టారు, ఇవన్నీ అధికార పార్టీ అనుబంధ వ్యాపారులకు చెందుతాయని ఆరోపించారు. ప్రముఖ మద్యం బ్రాండ్లను పూర్తిగా తొలగించి, అధ్వాన్నమైన నాణ్యత కలిగిన కొత్త బ్రాండ్లను ప్రవేశపెట్టారని అన్నారు. 26 కొత్త కంపెనీలు భారీ లాభాలను పొందాయని, రూ.20,356 కోట్ల విలువైన మద్యం అమ్మకాలను గోప్యంగా నిర్వహించారని వెల్లడించారు

**పంపిణీ దశలో అవినీతి :**

ఆంధ్రప్రదేశ్ స్టేట్ బేవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్ మద్యం సేకరణను పూర్తిగా నియంత్రించింది, అధికార పార్టీ సహచరుల నియంత్రణలో ఉన్న బ్రాండ్‌లకు మాత్రమే అనుకూలంగా వ్యవహరించింది దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా, ప్రత్యేకమైన బ్రాండ్లను మాత్రమే అందుబాటులో ఉంచారు. గత ఐదు సంవత్సరాలలో మద్యం అమ్మకాల ద్వారా వచ్చిన రూ.99,413 కోట్ల ఆదాయంలో, డిజిటల్ లావాదేవీలు కేవలం రూ.615 కోట్లు మాత్రమే, ఇది పెద్ద ఎత్తున ఆర్థిక దుష్ప్రవర్తనను ఎత్తి చూపిందని విమర్శించారు రూ.2,000 కోట్ల రూపాయలు ఒక ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కంపెనీ పేరుతో దుబాయ్‌కి మళ్లించారని సమాచారం. ఈ మద్యం కుంభకోణం ఫలితంగా 2019 - 2024 వరకు రాష్ట్ర ఖజానాకు రూ.18,860.52 కోట్ల నష్టం వాటిల్లిందని అన్నారు.

**కేంద్ర ప్రభుత్వాన్ని కోరిన డిమాండ్లు**

ఆర్థిక దుర్వినియోగాన్ని భర్తీ చేయడానికి ఆంధ్రప్రదేశ్‌కు రెవెన్యూ లోటు సహాయం మంజూరు చెయ్యాలి. అవినీతిని అరికట్టడానికి, పన్ను వసూళ్లలో పారదర్శకతను నిర్ధారించడానికి మద్యాన్ని జిఎస్టీ పరిధిలోకి తీసుకురావాలి. ఆంధ్ర మద్యం కుంభకోణానికి కారణమైన వారిపై దర్యాప్తు చేసి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ , కేంద్ర దర్యాప్తు సంస్థలను ఆదేశించాలని విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలకు న్యాయం జరిగేలా చూడటంలో టీడీపీ కట్టుబడి ఉందని ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు హామీ ఇచ్చారు.

## ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవ సందర్భంగా
## గవర్నమెంట్ హాస్పటల్ డాక్టర్ల ర్యాలీ





**వినుకొండ, మేజర్ న్యూస్:-**

"వరల్డ్ టీబీ డే" వినుకొండ ప్రభుత్వ ఆస్పటల్ నందు ప్రపంచ టిబి దినోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హాస్పటల్ ఆవరణలో మానవహారంగా నిలుచుని టీబి పై ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎన్ఎస్పి. యుపిహెచ్సి. ఆశాలు ఏఎన్ఎంలు డాక్టర్స్ హనుమన్ నగర్ యూ పి హెచ్ సి సిబ్బంది వినుకొండ సి హెచ్ సి. డాక్టర్స్ ఏఎన్ఎంఎస్ ఆశాలు పాల్గొనడం జరిగినది సోమవారం టీబీ డే సందర్భంగా పిపి యూనిట్ ఎం ఓ టి సి డాక్టర్ సౌమ్య మాట్లాడుతూ ప్రజలు క్షయ వ్యాధిపట్ల అప్రమత్తంగా ఉండాలని రెండు వారాల జ్వరము కల్లె లో రక్తము పడుట బరువు తగ్గుట ఈ లక్షణాలు ఉన్నవారు కళ్ళే పరీక్ష ఎక్సరే రెండు పరీక్షలు చేయించుకోవాలని సంబంధించిన మందులు ఖచ్చితముగా వినుకొండ సిహెచ్ సి నందు అందజేయబడతాయని తెలియజేశారు. వినుకొండ సిహెచ్ సీ సూపర్నెంట్ అబ్దుల్ రజాక్ డాక్టర్ సౌమ్య సుధా ప్రవంతి ఎస్కె సుభాని ఎన్.రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి పనుల బిల్లులు రావడం లేదు

**- సిపిఎం బృందం దృష్టికి కూలీల అవేదన**



**తెనాలి, మేజర్ న్యూస్**

ఉపాధి పనులు సంబంధించి రెండు నెలలు బిల్లు రావటం లేదని నాలుగు వారాలు పనులు చేసిన బిల్లులు పడటం లేదని పిల్లి ఫ్రాన్సిస్ సిపిఎం నాయకులు వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. సోమ వారం సిపిఎం బృందం కొల్లిపర మండలం దావులూరులో ప్రజా చైతన్య యాత్ర సందర్భంగా గ్రామంలో సర్వే నిర్వహించారు. గుండేరు డ్రైన్ కింద సాగు చేసుకుంటున్నా పేద ఎస్సీ రైతులకు బోర్లు వేయించి నీటి సదుపాయం కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. వ్యవసాయ పనులు లేకపోవడంతో వలసలు పోవాల్సిన పరిస్థితి వస్తుందని జొన్న మొక్కజొన్న పనులు అయిపోయిన తరువాత ఏప్రిల్ నుంచి పనులు కోసం వెతుకులాట వెతుకులాడుతున్నామని తెలిపారు. తెనాలి తదితర ప్రాంతాలకు వలసలు పోవలసిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. కౌలు రైతులకు గుర్తింపు కార్డులు కొద్దిమందికి వచ్చి ఉన్నాయని కార్డు ఉన్నవారికి రుణాలు అందటం లేదని కౌలు రైతులు తెలిపారు. ఐటిఐ డిగ్రీ డిగ్రీ చదువుకొని ఖాళీగా ఉన్న యువకులకు ప్రభుత్వమే ఉచిత కోచింగ్ సెంటర్ ద్వారా అవకాశం కల్పించాలని యువకులు కోరారు. తల్లికి వందనం 45 సంవత్సరాలు దాటిన మహిళలకు డబ్బులు పడటం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. బేతాళ బజారు మసీదు బజారు లైబ్రరీ సెంటర్ నుంచి సైడ్ కాలువలు లేక దోమలతో అవస్థలు పడుతున్నామని తెలిపారు. దళితవాడకు ఉన్న కొద్దిపాటి స్మశాన స్థలం నిండి పోయిందని ప్రభుత్వం స్మశాన స్థలం మంజూరు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు ములకా శివ సాంబిరెడ్డి, కోట చంద్రశేఖర రావు, జిలుగు ముక్కంటి తదితరులు పాల్గొన్నారు.

# దుగ్గిరాల ఎంపీపీగా ఎన్నిక కానున్న షేక్ జబీన్ !

**దుగ్గిరాల, మేజర్ న్యూస్:-** దుగ్గిరాల మండల ఎంపీపీగా టిడిపి పార్టీకి చెందినషేక్. జబీన్ ఎంపికకు లైన్ క్లియర్ అయింది. ఎన్నికల కమిషన్ ఆదేశాలు మేరకు ఈనెల 27న రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగానున్న ఎంపీపీ పదవులకు ఎన్నిక నిర్వహించనున్న నేపథ్యంలో దుగ్గిరాల ఎంపీపీ ఎన్నిక మండల పరిషత్ కార్యాలయంలో ఈనెల 27న ఉదయం 11 గంటలకు ఎంపీపీ ఎంపిటీసీలతో సమావేశం ఏర్పాటు కానున్నది. ఆ సమావేశంలో ఎంపీపీని ఎన్నుకోనున్నారు. దుగ్గిరాల ఎంపీపీ ఎన్నికలకు సంబంధిం చిన షెడ్యూల్‌ను ఎంపిటీసీలకు ఈనెల 23న అందజేశారు ఇప్పటివరకు ఇన్చార్జిగా వ్యవహరిస్తున్న షేక్ జబీన్ రెగ్యులర్ ఎంపీపీగా ఇకనుండి వ్యవహరించేందుకు మార్గం సుగమం అవుతుంది. గత వైసిపి ప్రభుత్వంలో దుగ్గిరాల మండల ఎంపీపీగా బీసీ వర్గానికి కేటాయించడం జరిగింది. బీసీ వర్గం నుండి టిడిపి పార్టీ తరఫున షేక్. జబీన్ గెలుపొంది దుగ్గిరాల ఎంపీపీగా పీఠమును అధిష్టించవలసి ఉండగా డామిట్ కద అడ్డం తిరిగి అప్పటి వైసిపి ప్రభుత్వం అధికారులచే బీసీ సర్టిఫికెట్ జారీ చేయకుండా నానా యాగి చేసిన విషయం విధితమే .దుగ్గిరాల మండలంలోని 18 ఎంపీటీసీలకు కాను తెలుగుదేశం పార్టీకి 9 ఎంపిటీసీలు వైసీపీ పార్టీకి 8 ఎంపిటీసీలు జనసేన నుండి ఒక ఎంపీటీసీ గెలుపొందారు .20 21 సెప్టెంబర్ 24న ఎంపీపీ ఎన్నికకు దుగ్గిరాల మండల కార్యాలయ 0 లో సమావేశం ఏర్పాటు చేశారు. ఆ సమావేశంలో కోరం కాకపోవడంతో ఎంపిపి ఎన్నిక వాయిదా పడింది. తిరిగి మరుసటి రోజు 25న మళ్లీ సమావేశం ఏర్పాటు చేసిన కోరం ఏర్పాటు కాలేదు. దీంతో ఎంపీపీ ఎన్నిక వాయిదా పడింది .ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు 20 22 మే 5న తిరిగి ఎంపీపీ ఎన్నిక సమావేశం జరిగింది. ఆ సమావేశంలో ఎంపీపీ ఎన్నిక నిర్వహించారు. ఎంపీపీగా చింతలపూడి గ్రామ వైసిపి పార్టీ ఎంపీటీసీ దానబోయిన సంతోష రూప వాణి. ని ఎన్నుకున్నారు .అనంతరం అప్పటి వైసిపి పార్టీ మంగళగిరి ఎమ్మెల్యే ఆ సమావేశంలో పాల్గొన్నారు. ఎంపీపీ ఎన్నిక అనంతరం ఎమ్మెల్యే సమావేశం నుంచి వెళ్లిపోయారు. అదేరోజు వైస్ ఎంపీపీ ఎన్నిక నిర్వ హించారు. ఆ ఎన్నికల్లో టిడిపికి చెందిన చిలు వూరు ఎంపీటీసీ. షేక్ జబీన్ వైస్ ఎంపీపీగా ఎన్ను కున్నారు. ఆ తదనం తరం గత ఏడాది ఎన్నికలు జరగడం ఊహించిన విధంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం మంగళగిరి నియోజకవర్గం నుండి తెలుగుదేశం పార్టీ తరఫున నారా లోకేష్ గెలుపొందడం జరిగింది. ఆనాడు బీసీ సర్టిఫికెట్ కోసం పాదయాత్ర చేస్తున్న నారా లోకేష్ దృష్టికి.దుగ్గిరాల మండల టిడిపి నాయకులు బీసీ సర్టిఫికెట్ విషయాన్ని తీసుకుని వెళ్ల డం జరిగింది. ఆ తదుపరి అధికారంలోకి కూటమి ప్రభుత్వం రావ డంతో దొడ్డిదారిలో ఎంపీపీ పదవిని చేపట్టిన సంతోష రూపావాణి 2024 ఆగస్టు 23న రాజీనామా చేశారు. అధికారులు రాజీనామాను ఆమోదించారు.



ఆ తదుపరి ఆగస్టు 27 నుండి ఇన్చార్జి ఎంపీపీగా. షేక్ జబీ.న్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈనెల 27న మండల పరిషత్ కార్యాలయంలో ఉదయం 11 గంటలకు ఎంపీపీ ఎన్నికలకు ఎన్నిక జరగనున్నది. ఎంపిటిసి లకు ఈనెల 23న నోటీసులు అందజేశారు. ఎంపీపీగా షేక్ జబీన్ ఎన్నిక కావడం తథ్యం అని తెలుస్తుంది. ఈ ఎంపీపీ ఎన్నికకు రాష్ట్ర విద్యాశాఖ, ఐటీ శాఖ మాత్యులు మంగళగిరి శాసనసభ్యులు నారా లోకేష్ హాజరు కానున్నట్లు పార్టీ వర్గాలు ద్వారా తెలుస్తుంది..

## జిల్లా మండల నాయి బ్రాహ్మణ ఆధ్వర్యంలో క్షీరాభిషేకం



**పెదకాకాని మేజర్ న్యూస్ :-** పెదకాకాని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జిల్లా, మండల నాయి బ్రాహ్మణ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, నాయి బ్రాహ్మణులకు ప్రక టించిన పథకాలకు ఆంధ్రప్రదేశ్ నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ ఫెడరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం హర్షం వ్యక్తం చేశారు. సోమవారం మండల కేంద్ర మైన పెదకాకాని టిడిపి కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సంద ర్భంగా చైర్మన్ రుద్రకోటి సదాశివరావు మాట్లాడుతూ రాష్ట్రంలో నాయి బ్రాహ్మణులకు అవకాశం కల్పిం చారం్నారు. అనంతరం సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రినారా లోకేష్ చిత్ర పటాలకు క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ నాయి బ్రాహ్మణ కార్పొ రేషన్, ఫెడరేషన్ డైరెక్టర్ మున్నంగి శివ శేషయ్య, జిల్లా నాయకులు నాదెల వెంక టేశ్వర్లు, కొమ్మూరు మల్లికార్జున, నాదశ్వర బృందం మున్నంగి బాజీ రావు, మండల నాయకులు కాకాని సుబ్బా రావు, కాకాని చిన్ని, అద్దంకి రవి, కాకాని సదాశివరావు, జిడుగు శేఖర్, కొమ్మూరి వెంక ట్రావు, కాకాని భాస్కర రావు, పల్లికోన కోటేశ్వ రావు, కొండూరు వెంకట్రావులు అన్నారు.

## జేఎన్టీయూను పరిశీలించిన ఎమ్మెల్యే డా.చదలవాడ

**నరసరావుపేట మేజర్ న్యూస్:**

నరసరావుపేట మండలం కాకాని వద్ద గల జేఎన్టీయూ కళాశాల నందు నరసరావుపేట శాసన సభ్యులు డా.చదలవాడ అరవింద బాబు కళాశాల ప్రిన్సిపల్‌తో కలిసి పర్యటించారు. వచ్చే విద్యా సంవ త్సరానికి తరగతి గదులు హాస్టల్ ఆటల ప్రాంగణం పూర్తి అవ్వని పనులను త్వరగా పనులు పూర్తి చేయాలనీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌ను ఆదేశించారు ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు కొల్లి బ్రహ్మయ్య మన్నన్ షరీఫ్ కూటమి నేతలు పాల్గొన్నారు.

## ఇంటి పన్నును సకాలంలో చెల్లించాలి..

**- ఈఓపిఆర్డి. కె .జె. నెహ్రూ.**



**దుగ్గిరాల, మేజర్ న్యూస్**

దుగ్గిరాల మండల పరిధి లోని గ్రామాల ప్రజలు ఇంటి పన్నును సకాలంలో చెల్లించి గ్రామాభివృద్ధికి సహకరించాలని ఈ ఓ పి ఆర్ డి కే. జవహర్లాల్ నెహ్రూ అన్నారు. దుగిరాల మండలంలో ఒక కోటి 52 లక్షల రూపాయల కు గాను కోటి 33 లక్షల రూపాయలు వసూలు చేసినట్లు తెలిపారు. దుగ్గిరాల మండలంలోని గొడవర్రు, చిన్న పాలెం, చుక్కపల్లి పల్లి వారి పాలెం, ఈమని గ్రామాల్లోని ప్రజలు నూటికి నూరు శాతం ఇంటి పన్నును చెల్లించారని తెలియజేశారు .ఈనెల చివరిలోపు మండల గ్రామాల్లోని ప్రజలు ఇంటి. పన్నును చెల్లించాలని కోరారు. ఇంటి పన్నును సకాలంలో చెల్లించి గ్రామాభివృద్ధికి తోడ్పాటు అందించాలని జవహర్లాల్ నెహ్రూ కోరారు.



## ఉప్పలపాడు ప్రజలకు ఇబ్బందులు రానివ్వొద్దు

### జేసీకి ఎమ్మెల్యే డాక్టర్ అరవిందబాబు సూచన



**నరసరావుపేట రూరల్, మేజర్ న్యూస్:**

అమరావతి – అనంతపురం హైవే నిర్మాణంలో భాగంగా నరసరావుపేట మండలం ఉప్పలపాడు గ్రామానికి ఎలాంటి ఇబ్బందులు రానివ్వొద్దని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ గనేరియాకు విన్నవించారు. ఈమేరకు సోమవారం ఎమ్మెల్యే ఉప్పలపాడు గ్రామ ప్రజలతో వెళ్లి జేసీని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే చదలవాడ జేసీకి పలు అంశాలపై చర్చించారు. త్వరలో చేపట్టనున్న హైవే పనులు ఉప్పలపాడు గ్రామం మీదుగా జరగనున్నాయి. ఈనేపథ్యంలో కొందరు పేదలకు చెందిన ఇళ్లు, స్థలాలు రోడ్డు పక్కనే ఉన్నాయి. రహదారి విస్తరణ పనులు మొదలు పెట్టె సమయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలని జేసీకి సూచించారు. అనంతరం ఎమ్మెల్యే అరవిందబాబు 'డ్రగ్స్ వద్దు.. చదువే ముద్దు' అనే అవగాహన సదస్సులో పాల్గొన్నారు.

**జేఎన్టీయూ కాలేజీ సందర్శన..**

కాకాని వద్ద ఉన్న జేఎన్టీయూ కళాశాలను ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు సందర్శించారు. ఈసందర్భంగా విద్యార్థులు హాజరు శాతం, అధ్యాపకుల పనితీరుపై ప్రిన్సిపాల్‌ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రిన్సిపాల్‌తో కలిసి కళాశాల భవన సముదాయాలు పరిశీలించారు. వచ్చే విద్యా సంవత్సరానికి అదనపు తరగతి గదులు, హాస్టల్, క్రీడా మైదానం వంటి సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు. అసంపూర్తిగా ఉన్న పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే వెంట టీడీపీ సీనియర్ నేతలు కొల్లి బ్రహ్మయ్య, మన్నన్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## నిరాధారిత ఆరోపణలు చేస్తే చర్యలు తప్పవు

### జూలకంటి అక్కిరెడ్డి

- ఆధారాలు లేని ఆరోపణలు చేస్తే ఉపేక్షించేది లేదు.
- న్యాయ పోరాటానికి వెనుకాడము.
- పరువు నష్టం దావా వేయడానికి సిద్ధం.
- తనపై వచ్చిన ఆరోపణలపై స్పందించిన అక్కిరెడ్డి.



**వెల్దుర్తి, మేజర్ న్యూస్ :**

గ్రానైట్ లారీలను అక్రమంగా తరలిస్తున్నట్లుగా జూలకంటి అక్కిరెడ్డిపై ఒక పత్రికలో ప్రచురించిన కథనంపై స్పందిస్తూ వెల్దుర్తి లోని క్యాంపు కార్యాలయం నందు ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో మాజీలు చేసిన తప్పులను నేటి కూటమి ప్రభుత్వంలో సిఐడి కి అప్పగించే యోచనలో ఉన్న నేపథ్యంలో ప్రజల ఆలోచనలు మళ్లించేందుకు, ఆధారం లేని తప్పుడు ఆరోపణలు తనపై చేస్తున్నారని తీవ్రంగా మండిపడ్డారు. సంబంధం లేని ప్రదేశంలో ఫోటోలు తీసి మాచర్లలో జరుగుతున్నట్లుగా ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విధమైన తప్పుడు కథనాలను ప్రచురించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని, ఈ అంశంపై న్యాయ పోరాటానికి సిద్ధమని తెలియజేశారు. నియోజకవర్గంలోని ప్రజలు ప్రశాంతంగా ఉన్నారని, ఈ నేపథ్యంలో ఆధారాలు లేని ఆరోపణలు చేసి తమపై బురదజల్లే ప్రయత్నం మానుకోవాలని ప్రత్యర్థులను హెచ్చరించారు.

# క్షయ వ్యాధి అంతం మనందరి బాధ్యత

## జిల్లా వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ సౌభాగ్యవాణి

**తెనాలి, మేజర్ న్యూస్**




ప్రపంచ టీబి డే పురస్కరించుకుని తెనాలిలో క్షయ వ్యాధిపై అవగాహన ర్యాలీ సోమవారం నిర్వహించారు. తొలుత జిల్లా వైద్యశాలలో ఆర్ఎంఓ సురేష్ , తెనాలి టీబి యూనిట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ దేవరపల్లి సుభాష్ రమాదేవి లు జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ర్యాలీ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి వద్ద నుండి అమరావతి ప్లాట్స్ రోడ్డు మీదగా కో గంటిశివయ్య హై స్కూల్ వరకు కొనసాగింది. అక్కడినాలుగు కూడలిలోని పోలీస్ బొమ్మ వద్ద మానవహారంగా నర్సింగ్ విద్యార్థులు ఏర్పడి క్షయ వ్యాధికి సంబంధించిన నినాదాలు చేశారు. మానవహారంగా ఏర్పడిన స్టూడెంట్స్ చేత మార్త గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ అధినేత యనమల ఈశ్వర్ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ర్యాలీ ఆర్సీఎం చర్చి మీదగా తిరిగి గవర్నమెంట్ హాస్పిటల్ కు చేరుకుంది. అనంతరం ఎం సి హెచ్ బిల్లింగ్ నందు ఏర్పాటు చేసిన సమావేశంలో తెనాలి జిల్లా వైద్యశాల మెడికల్ సూపరింటెండెంట్ సౌభాగ్యవాణి మాట్లాడుతూ క్షయ వ్యాధిని అంతం చేసేందుకు ప్రతి ఒక్క విద్యార్థి, ఆశా కార్యకర్త, ఏఎన్ఎమ్ లు కృషి చేయాలని కోరారు. మార్తా గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ అధినేత యనమల ఈశ్వర్ మాట్లాడుతూ 1882లో కనుగొన్న ఈ వ్యాధి ఇప్పటికీ వ్యాప్తి చెందుతుందని ఇన్ని సంవత్సరాలుగా అనేకమంది వ్యాధి బారిన పడి క్షయ వ్యాధి వల్ల అనేక మరణాలు జరుగుతున్నాయన్నారు. ప్రతి ఒక్కరూ శ్రద్ధ వహించి క్షయ వ్యాధిని అంతం చేసే విషయంలో తమ వంతు కృషి చేయాలని కోరారు. క్షయవ్యాధి లక్షణాలు ఉన్నవాళ్లు హాస్పిటల్లో అందిస్తున్న సేవలు ఉపయోగించుకుని క్షయ వ్యాధి నుంచి విముక్తి కావాలని సూచించారు. అనంతరం గత సంవత్సరంలో క్షయ వ్యాధి నిర్మూలనలో పాలుపంచుకున్న ఉత్తమ స్టాఫ్‌కి ఎగ్జామ్స్ లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెడికల్ సూపర్నెంట్ డాక్టర్ సౌభాగ్యవాణి, పి పి యూనిట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాంబాబు టీబి యూనిట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ దేవరపల్లి సుభాష్ రమాదేవి గారు మార్తా గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ అధినేత యనమల ఈశ్వర్, డాక్టర్ రాధిక చేతుల మీదుగా ప్రతిభ కనబరిచిన వారికి ప్రశంస పత్రాలను అందించినారు. క్షయవ్యాధిగ్రస్తులకు శ్రీ వీరబ్రహ్మేంద్ర చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో పౌష్టికాహార పంపిణీ చేశారు. గతంలో మందులు వాడి తగ్గిపోయిన ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు వ్యక్తులను టీబి చాంపియన్స్‌గా ప్రకటించారు. కార్యక్రమంలో మార్తా గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ మేనేజ్మెంట్ సిబ్బంది, టీచింగ్ స్టాఫ్ నాన్ టీచింగ్ స్టాఫ్ విద్యారినిలు, శ్రీ వెంకటేశ్వర్ల నర్సింగ్ కాలేజీ విద్యార్థిని విద్యార్థులు ఏఎస్ఎన్ ఫార్మసీ విద్యార్థులు, యుఎల్ బి ఆరోగ్య విస్తరణాధికారి అందె బాలచంద్రమౌళి , లెప్రసీ శ్యామ్ డిహెచ్ స్టాఫ్ టీబి యూనిట్ సిబ్బంది పాల్గొన్నారు.

## బ్రాహ్మణ భవనానికి రూ.2 లక్షలు సాయం అందించిన చీఫ్ విప్ జీవీ





**వినుకొండ, మేజర్ న్యూస్**

వినుకొండ నియోజకవర్గంలో నిర్మాణంలో ఉన్న బ్రాహ్మణ భవనానికి ప్రకటించిన మేరకు రూ.2 లక్షలు విరాళం అంద జేసిన చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు వారికి వ్యక్తిగతంగా, ప్రభుత్వ పరంగా కూడా అన్నివిధాల అండగా నిలుస్తామని కూడా హామీ ఇచ్చారు. వారి అపరకరమల సత్రానికి ముఖ్యమంత్రి చంద్రబాబు ద్వారా రూ.25 లక్షలు నిధులు తీసుకొచ్చి, పనులు పూర్తి చేసేందుకు కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. అలాగే వేద పాఠశాల, గాయత్రీనగర్ అభివృద్ధికి అండదండలుగా ఉంటామన్నారు. సోమవారం వినుకొండలోని చీఫ్ విప్ కార్యాలయంలో తనను కలసిన బ్రాహ్మ ణ సంఘాలతో ఆప్యాయంగా మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు జీవీ. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎప్పుడూ లేనివిధంగా కూటమి ప్రభుత్వంలో, ముఖ్యమంత్రి చంద్రబాబు చొరవతో బ్రాహ్మణ సంక్షేమం కోసం చర్యలు తీసుకుంటున్నామన్నారు. 2014 ఎన్నికల్లో హామీ ఇచ్చిన మేరకు అధికారంలోకి రాగానే బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేశామని.. ఈ దఫా అధికారంలోకి వచ్చినప్పటి నుంచి వారి సంక్షేమం, అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామ న్నా రు. ఆ క్రమంలోనే బ్రాహ్మణ సంఘ అభివృద్ధి కోసం జరుగుతున్న భవన నిర్మాణానికి కావాల్సిన అనుమతులు కూడా వేగంగా వచ్చేలా ఆర్డీవో, తహసీల్దార్‌లతో మాట్లాడతానని తెలిపారు. అలానే గాయత్రీనగర్‌లో ఇల్లు కట్టాలి అనుకున్న వాళ్లు హౌసింగ్ లోన్‌లు, ప్రభుత్వం తరఫున గృహ నిర్మాణ సాయం అందించేలా చర్యలు తీసుకుంటామన్నారు. గృహనిర్మాణ శాఖ అధికారులతో మాట్లాడటం కూడా జరిగిందన్నారు. స్థలం, ఇల్లు లేని పేద బ్రాహ్మణులకు టిడ్కో ఇళ్లు ఇచ్చేలా చూస్తామని కూడా ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. తమ వినతులపై సానుకూలంగా స్పందించిన చీఫ్ విప్ జీవీకి ఈ సందర్భంగా బ్రాహ్మణ సంఘ పెద్దలు కృతజ్ఞ తలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మణ సంఘం తరఫున పీవీ సురేష్ బాబు, జీవీ రమణరావు, కేసనపల్లి సుబ్బారావు, గాలి శ్రీనివాసరావు, జి.మాధవరావు, బొగ్గరం బుచ్చిరాజు, సీహెచ్ భవాని శంకర్, బి.రవికుమార్, జనార్ధన చార్యులు, శ్రీనివాస్ శర్మ, వి.చంద్రశేఖర్, రఘు మాస్టర్, గాలి శ్రీ కృష్ణయ్య, మంత్రిరాజు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## విజేతలకు బహుమతులు

**నూజెండ్ల మేజర్ న్యూస్:–**

ప్రపంచ కబడ్డీ దినోత్సవం సందర్భంగా నూజెండ్ల మండలం పెద్దవరం గ్రామంలోని పాఠశాలలో సోమవారం బాల, బాలికలకు కబడ్డీ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. ప్రతి సంవత్సరం మార్చి 24 న కబడ్డీ దినోత్సవం జరుపుకుంటారని తెలిపారు. కబడ్డీ ఆంధ్ర ప్రదేశ్ మరియు పంజాబ్ రాష్ట్రాల అధికారిక క్రీడగా బంగ్లాదేశ్ యొక్క జాతీయ క్రీడగా కొనసాగుతుందని చెప్పారు.

కబడ్డీ ఆటను మనదేశంలో 'చెడుగుడు' అని కూడా అంటారని ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం ఘంటా నాగేశ్వరరావు విద్యార్థులకు తెలియజేశారు. కబడ్డీ ప్రేమికులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గంగాయ కుంటను చెరువుగా మార్చండి : ఏవి వీరాంజనేయులు



మాచర్ల ప్రతినిధి మేజర్ న్యూస్ : పెరుగుతున్న జనాభా కనుగుణంగా పట్టణవాసుల దాహార్తిని తీర్చేందుకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలని పట్టణానికి చెందిన విద్యా వేత్త ఏవి వీరాంజనేయులు సోమవారం తహసిల్దార్ బి కిరణ్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు. వీరాంజనేయులు మాట్లాడుతూ బుగ్గ వాగు నుండి మాచర్ల కు మంచినీటి పైప్ లైన్ స్కీము 30 ఏళ్లుగా పుర ప్రజలకు కలగా మిగిలిందన్నారు. పట్టణంలో 31 వార్డులు ఉన్నాయని కాగా, వాటిలో 20 వార్డుల వరకే మున్సిపల్ అధికారులు నీటిని అందించడం జరుగుతుందన్నారు. మిగిలిన వార్డుల ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా వేసవికాలంలో ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. పుర ప్రజల మంచినీటి కష్టాలను అధికమించాలంటే నాగార్జునసాగర్ కుడి కాలువకు సమీపంలో ఉన్న గంగాయ కుంటను మంచినీటి చెరువుగా మార్చాలన్నారు. తద్వారా పలు వార్డులకు మంచినీటినందిచడం సులువుతర మవుతుందన్నారు. నెహ్రూ నగర్ 2వ లైను ప్రాంతంలో కావలసినంత మున్సిపల్ స్థలంతో పాటు, ఫైర్ స్టేషన్ ప్రక్కన వాటర్ బిడ్ ఏర్పాటు, పిడబ్ల్యుడి కాలనీ లో వాటర్ ఓవర్ హెడ్ ట్యాంక్ ఏర్పాటు చేసి ఉండటంతో కొద్దిపాటి వ్యయంతో మంచినీటి సమస్యను అధికమించవచ్చని, గంగయ్య కుంట చెరువు అభివృద్ధి ద్వారా పట్టణానికి 2వ మంచినీటిని అందించే నేటి నిల్వ ప్రాంత మవుతుందని ఆయన సూచించారు. విషయంపై ఉన్నతాధికారులు దృష్టి సారించాలని ఆయన కోరారు.

## నీచ రాజకీయాలు చేయాలని చూస్తే తరిమి కొడతాం : జూలకంటి అక్కిరెడ్డి

### - నీలి పత్రిక సాక్షి పై పరువునష్టం దావా వేస్తాం



**మాచర్ల ప్రతినిధి మేజర్ న్యూస్:**
తన పై నిరాధారమైన ఆరోపణలు చేస్తూ.., నీలి పత్రిక సాక్షిలో విష ప్రచారం చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని టీడీపీ యువ నాయకులు జూలకంటి అక్కిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం విలేకర్లతో ఆయన మాట్లాడుతూ.., జగన్మోహన్ రెడ్డి విష పత్రిక సాక్షి లో తాను గ్రానైట్ లారీలను తరలిస్తున్నట్లు నిరాధార వార్తలు రాయడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని ఆయన ఖండించారు. మాచర్ల నియోజకవర్గానికి సంబంధం లేని ఎక్కడో తీసిన ఫోటోలను, మాచర్లలో జరుగుతున్నట్లు చూపిస్తూ.. తప్పుడు కథనాలు వండివారిస్తే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఆ విష పత్రిక పై పరువు నష్టం దావా వేసి,, న్యాయపోరాటం చేస్తానని చెప్పారు. గత ప్రభుత్వం లో పిన్నెల్లి బ్రదర్స్ ఆధ్వర్యంలో గ్రానైట్ లారీల దందాలో వందల కోట్లు కొల్లగొట్టిన ఉదంతాలను నియోజకవర్గ ప్రజలు ఇప్పటికీ మరువలేదని గుర్తు చేశారు. వారి చేసిన దందాలపై రేపోమాపో కూటమి ప్రభుత్వం సీఐడీ విచారణకు ఆదేశిస్తున్న క్రమంలో.., ఆ అవినీతి మరకలను తమ పై రుద్దాలని చూస్తున్నారని మండిపడ్డారు. మాచర్ల నియోజకవర్గంలో ఇటీవల వైసీపీ నాయకుల అక్రమాలు, అరాచకాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తుండటంతో డైవర్షన్ రాజకీయాలకు పిన్నెల్లి సోదర్లు తెరతీశారని అక్కిరెడ్డి ఆరోపించారు. ఇప్పటికే చేసిన దందాలు, దౌర్జన్యాలకు ఆజ్ఞాతంలోకి వెళ్లిన పిన్నెల్లి సోదర్లను ఆ పార్టీ నాయకులతో పాటు ప్రజలు సైతం చీదరించుకుంటున్నారని ఎద్దేవా చేశారు. ప్రజల దృష్టిని మరల్చుడానికి తమపై ఇటువంటి తప్పుడు వార్తలు రాయిస్తే తాట తీస్తామని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసిపి నాయకులు తమ ఉనికి కోసం ప్రశాంతంగా ఉన్న నియోజకవర్గంలో కుట్రలు, అలజడులు సృష్టించాలని చూస్తున్నారని, ఇటువంటి నీచ రాజకీయాలు చేయలని చూస్తే.., తరిమికొడతామని ఈ సందర్భంగా అక్కిరెడ్డి హెచ్చరించారు.

# అయ్యో మేము బతికేది ఎట్టా

### 14 నెలలుగా అందని జీతాలు
### జిల్లా పరిషత్ లో అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల వెతలు

**గుంటూరు జిల్లా పరిషత్ మేజర్ న్యూస్:**
గుంటూరు జిల్లా పరిషత్ కార్యాలయంలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులు గత 14 నెలలుగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వీరికి జీతాలు చెల్లించే విషయంలో ఫైల్ పై ఉన్నతాధికారి సంతకం చేయటం లేదు. దీంతో అప్పులు చేసుకుని జీవితాన్ని వెళ్ళబోస్తున్నారు .ఆరుగురు ఔట్సోర్సింగ్ ఉద్యోగులు దీనస్థితి ఇది. సకాలంలో జీతాలు రాకపోవటంతో మానసిక ఒత్తిడికి గురై పిడపర్తి పవన్ అనే ఉద్యోగి ఇటీవల మరణించాడు. అయినప్పటికీ అధికారులలో చలనం కనిపించడం లేదు. గతంలో సీఈవోగా పనిచేసిన ఒక అధికారి జీతాలు ఇచ్చే ఫైలుపై సంతకం చేయకుండానే బదిలీ అయ్యాడు. అయితే ఇప్పుడు వచ్చిన సీఈఓ ను ఆ ఫైల్ పై సంతకం చేయమంటే గత సీఈఓ సంతకం



చేయాలని తను చేయనని భీష్మించు కుని కూర్చున్నాడని తెలుస్తోంది. పంతాలకు పోయి ఉద్యోగుల జీవితాలతో అధికారులు చెలగాటం ఆడుతున్నారు. పాలకవర్గం జీతాల కోసం 14 లక్షల రూపాయలను జిల్లా పరిషత్ నిధుల నుండి విడుదల చేసింది. అయినప్పటికీ ప్రస్తుతం ఉన్న సీఈఓ ఆఫైలుపై సంతకం చేయడానికి సశే మీరా అంటున్నాడని తెలియ వచ్చింది. జిల్లా పరిషత్ చైర్మన్ చెప్పినప్పటికీ సంతకం విషయంలో దాటవేస్తూ కాలం వెళ్లబుచ్చుతున్నట్టు సమాచారం. అయితే ఉద్యోగులు తీవ్ర మానసిక వెదకు ఆర్థిక ఇబ్బందులకు గురవుతూ తమ జీతాల కోసం ఆశగా ఎదురుచూస్తున్నారు. ఇప్పటికైనా పై అధికారులు ఈ విషయాన్ని గమనించి ఉద్యోగులకు జీతాలు అందేలా చూడాలని కోరుతున్నారు.

# మహిళ దారుణ హత్య

**పిడుగురాళ్ల, మేజర్ న్యూస్ :** పిడుగురాళ్ల పట్టణ శివారులోనే మారుతి నగర్ లో యువతి దారుణ హత్య కు గురైంది. వివరాల్లోకి వెళితే వివాహేతర సంబంధ నేపథ్యంలో తాటి ఆదిలక్ష్మి వయసు 33 సంవత్సరాలు అనే మహిళ దారుణ హత్యకు గురైంది. వేముల కొండలు వయసు 55 సంవత్సరాలు అనే వ్యక్తి తో వివాహేతర సంబంధాలు కలిగి ఆర్థిక లావాదేవీలు నేపథ్యంలో సహజీవనం చేస్తున్న కొండలు అనే వ్యక్తి హత్య చేసి ఉంటారని ఆదిలక్ష్మి కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఆదివారం రాత్రి హత్య చేసి మృతదేహాన్ని ఇంటి నుండి క్వారి గుంతల దాక ఈడ్చ్ కెళ్ళి క్వారీ గుంతలో పడవేసిన వైనం, మృతురాలికి ఇద్దరు సంతానం తాటి వెంకట శ్రావణి 14 సంవత్సరాలు, పాటి సాయి శ్రావణ్ 12 సంవత్సరాలు తల్లిపోయిన బాధతో పిల్లల ఏడుపు చూసే వాళ్లకు కన్నీళ్లు తెప్పిస్తున్నాయి. సోమవారం ఉదయం పిడుగురాళ్ల స్టేషన్ సీఐ వెంకట్రావు ఆధ్వర్యంలో మృతదేహాన్ని నీటి నుండి పైకి తీసి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గురజాల ప్రభుత్వాసుపత్రికి తరలించారు.





## మాజీ ఎంపీటీసీ ఆకుల ఉమా మహేశ్వరరావుకు మాతృ వియోగం



**మంగళగిరి, మేజర్ న్యూస్:**
యర్రబాలెం మాజీ ఎంపీటీసీ సభ్యులు, టీడీపీ సీనియర్ నాయకులు ఆకుల ఉమా మహేశ్వరరావు మాతృమూర్తి ఆకుల మాణిక్యం (74) మృతి చెందారు. ఆమెకు కుమారుడు, ముగ్గురు కుమార్తెలు కలరు. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె సోమవారం సాయంత్రం తన నివాసంలో తుదిశ్వాస విడిచారు. మంగళవారం ఉదయం 10గంటలకు తన మాతృమూర్తి అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుమారుడు ఉమా మహేశ్వరరావు తెలిపారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికకు నాలుగు అర్జీలు

మాచర్ల ప్రతినిధి మేజర్ న్యూస్ : మాచర్ల పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఈ సోమవారం రోజున నాలుగు అర్జీలు అందాయని తాసిల్దార్ బి.కిరణ్ కుమార్ అన్నారు. ఆ నాలుగు అర్జీలలో వెబ్ లాండ్ సమస్యలు సర్వేయర్ సమస్యలు మీద అర్జీలు పెట్టుకున్నారని ఆ సమస్యలను పరిశీలించి వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని ఎమ్మార్వో తెలిపారు.



# పిఎంజి చిల్డ్రన్ హెూమ్‌లో పిల్లలతో కెఎల్ యు విద్యార్థులు..

### పిఎంజి చిల్డ్రన్ హెూమ్ పిల్లలకు బియ్యం, పండ్లు, కేక్ ల పంపిణీ

**మంగళగిరి, మేజర్ న్యూస్:**
అంతర్జాతీయ ఆనంద దినోత్సవ సందర్భంగా కెఎల్ డీమ్డ్ యూనివర్సిటీలోని ఎఫ్ఇడి విభాగం, వాల్యూ ఎడ్యుకేషన్ సెంటర్, ఉమెన్ డెవలప్మెంట్ సెల్ ఆధ్వర్యం లో మంగళగిరి లోని పిఎంజి చిల్డ్రన్ హెూమ్ లో ఉన్న పిల్లలకు బియ్యం, పండ్లు, కేక్ లను హెూమ్ లో పంపిణి చేశారు. ఈ సందర్భంగా వాల్యూ ఎడ్యుకేషన్ సెంటర్ సైకాలజిస్టు విజయరత్నం మాట్లాడుతూ కష్టపడి చదివితే ఆనందకరమైన జీవితం సొంతం అవుతుందని అన్నారు. అందుకు ఆత్మవిస్వాసం తో ముందడుగు వేయాలని సూచించారు. కెఎల్ వర్శిటీ విద్యార్థులు హెూమ్ లో ఉన్న పిల్లలతో తమ అనుభవాలను పంచుకుని, ధైర్యం కలిగించారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ ఏ. విజయ రత్నం, వాల్యూ ఎడ్యుకేషన్ సెంటర్ బృంద సభ్యులు, ఉమెన్ డెవలప్మెంట్ సెల్ బృంద షభ్యులు , విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వర్శిటీ వీసీ డాక్టర్ జి.పార్థసారధివర్మ, ప్రోవీసీలు డాక్టర్ ఏవీఎస్.ప్రసాద్, డాక్టర్ కె.రాజశేఖరరావు, డాక్టర్ ఎన్.వెంకట్రామ్, విద్యార్థి సంక్షేమ విభాగం ఇంచార్జి డీన్ డాక్టర్ కెఆర్ఎస్.ప్రసాద్ తదితరులు కార్యక్రమం నిర్వహించిన వారిని అభినందించారు..



# మా ఇంట్లోనూ మహిళలు ఉన్నారు

## ఆట మీరు మొదలెట్టారు. ముగింపు నేను చూపిస్తా.. - ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు



పిడుగురాళ్ల మేజర్ న్యూస్ : మా ఇంట్లోనూ మహిళలు ఉన్నారు– ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు.10 రోజుల క్రితం కేసును ఆపాలని రాయబారానికి పంపారు.ఆట మీరు మొదలెట్టారు. ముగింపు నేను చూపిస్తా.. అన్నారు ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు. 40 ఏళ్లుగా విజ్ఞాన్ సంస్థలు నడుపుతున్నాం ఏపీలో మాకు భూమి కావాలని ప్రభుత్వాన్ని అడగలేదు.అమరావతిలో కూడా భూమి కోసం దరఖాస్తు చేయలేదు. 2009లో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు వేలంవేస్తే.. పాల్గొని అధిక ధర చెల్లించి భూమి తీసుకున్నాం–శ్రీకృష్ణదేవరాయలు. వేలానికి, కేటాయింపుకి మధ్య చాలా తేడా ఉంది. చాలా మంది దగ్గర విడదల రజిని డబ్బులు తీసుకున్నారు. 10 రోజుల క్రితం కేసును ఆపాలని. ఓ వ్యక్తిని నా దగ్గరికి రాయబారానికి పంపారని –టీడీపీ ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. మాజీ మంత్రి విడదల రజనీ తప్పు చేయన ప్పుడు తన వద్దకు రాయబారానికి మనిషికి ఎందుకు పంపారని నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు ప్రశ్నించారు. గతంలో ఎమ్మెల్యేగా ఉండగా తన కాల్ డేటాను తీసుకున్నారని నిన్న రజినీ చేసిన ఆరోపణలపై ఎంపీ ఇవాళ స్పందించారు. పది రోజుల కిందట ఒక వ్యక్తిని రజనీ తన దగ్గరకు పంపిం చారన్నారు. క్రషర్స్ యజమానికి డబ్బులు ఇస్తామని, గుంటూరులో కౌన్సిలర్ దుర్గా రావు దగ్గర ఇవ్వాల్సిన డబ్బులు పెడతామని, కేసులు వెనక్కి తీసుకోవాలని కోరారని తెలి పారు. 'నేను కాల్ డేటా తీసుకున్నానని ఆరో పణలు చేస్తున్నారు.. మా ఇంట్లోనూ మహిళ లు ఉన్నారు.. అలాంటి క్యారెక్టర్ నాది కాదు' అని ఎంపీ స్పష్టం చేశారు.

### వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలి

ప్రెస్ మీట్ లు పెట్టి విమర్శలు చేయడం కాదని, వాస్తవాలు తెలుసుకోవాలని రజనీకి ఎంపీ లావు హితవు పలికారు. ఐపీఎస్ అధికారి జాషువా స్వహస్తాలతో ఇచ్చిన స్టే ట్మెంట్లు ఆయన మీడియా ముందు పెట్టారు. బెదిరించి డబ్బులు లాక్కున్నారని రజనీ పై పోలీస్ స్టేషన్లో స్టోన్ క్రషర్స్ యజమా నులు ఫిర్యాదు చేశారని తెలిపారు. కానీ తాను ఫిర్యాదు చేసినట్టు అవాస్తవాలు మాట్లాడుతున్నారని చెప్పారు. కాల్ డేటా, భూముల విషయం మాట్లాడేటప్పుడు జాగ్రత్తగా మాట్లాడితే మంచిదని సూచిం చారు. నిజాలు తెలుసుకోకుండా మాట్లాడితే నవ్వుల పాలవుతారని హెచ్చరించారు. ఐపీఎస్ అధికారులను బెదిరించింది మీరు కాదా అని ప్రశ్నించారు.

### బుకాయింపులు ఎందుకు..

అక్రమాలు చేసి, రెడ్ బుక్ అంటూ మళ్లీ బుకాయింపులు ఎందుకని ఎంపీ లావు ప్రశ్నించారు. తాము 40 ఏళ్లుగా విజ్ఞాన్ సంస్థలు నడుపుతున్నామన్నారు. ఏపీలో మాకు భూమి కావాలని ఏ ప్రభుత్వాన్ని అడ గలేదని తెలిపారు.

అమరావతిలో కూడా భూమి కోసం దరఖాస్తు చేయలేదని వెల్ల డించారు. 2009లో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు వేలం వేస్తే పాల్గొని అధిక ధర చెల్లించి భూమి తీసుకున్నామని తెలిపారు. వేలానికి, కేటాయింపునకు మధ్య చాలా తేడా ఉందన్నారు.

## రంజాన్ పండుగ సంధర్బంగా పారిశుధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ చేసిన డాక్టర్ బుడే

నకరికల్లు మేజర్ న్యూస్



నకరికల్లు మండలం గుండ్లపల్లి గ్రామంలో స్థానిక పంచాయితీ ఆఫీసు నందు రంజాన్ పండుగ సంధర్భంగా 11 మంది పారిశుధ్య కార్మికులకు కొత్త దుస్తులు పంపిణీ చేసిన డాక్టర్ షేక్ ఫకీర్ అహ్మద్ బుడే,అనంతరం బుడే మాట్లాడుతూ గ్రామంలో పరిసరాలు శుభ్రం చేయుట కాలవల శుభ్రం చేయుట ప్రతి ఇంటి వద్దకు వెళ్లి తడి చెత్త పొడి చెత్త తీసుకొని రావటం వాటిని భద్రంగా డంపింగ్ యార్డ్ కు చేర్చడం మీరు చేస్తున్న పని చాలా కష్టమైనది ఆరోగ్యపరంగా కూడా చాలా ఇబ్బంది అయినది అయినా సరే గ్రామం కోసం మీరు చేస్తున్న కృషి ఎంతో అభినందనీయం మీకు ఎంత చేసిన ఎంత ఇచ్చిన తక్కువే కాబట్టి ప్రతి ఒక్కరూ బాధ్యతతో ప్రవర్తించి ప్రజల మన్ననలు పొందాలని అందరితో సఖ్యతతో మెలిగి గ్రామశు భ్రతకు పాటుపడి మన గ్రామ పంచాయతీకి మంచి పేరు తీసుకురావాలని మీ ఆరోగ్యం కూడా జాగ్రత్తగా చూసుకోవాలని కోరుకుంటున్నట్టు డాక్టర్ బుడే తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ కార్యదర్శి నాభి,పంచాయితీ సర్పంచ్ మోషే గ్రామస్తులు కరెంట్ సైదా, జాని,మరియు పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు

## అన్నక్యాంటీన్ల పరిసరాల్లో మొక్కలు నాటాలి

### నగర కమిషనర్ పులి శ్రీనివాసులు

**గుంటూరు నగర పాలక సంస్థ,మేజర్ న్యూస్:**



గుంటూరు నగరంలోని అన్నక్యాంటీన్ల పరిసరాల్లో మొక్కలు నాటాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం నల్లచెరువు మెయిన్ రోడ్ లోని అన్న క్యాంటీన్ ని పరిశీలించి, ప్రజలతో మాట్లాడి, సిబ్బందికి తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అన్న క్యాంటీన్లకు వచ్చే ప్రజలకు పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని, మొక్కలతో ఆహ్లాధకరంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. క్యాంటీన్ల వద్ద మౌలిక వసతుల కల్పన పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. క్యాంటీన్లల్లో ప్రతి పూట నిర్దేశిత సమయానికి ఆహారం అందించాలన్నారు. పరిసరాలలో సిసి కెమెరాలు పని చేసేలా, లైటింగ్ ఉండేలా చూడాలన్నారు. త్రాగునీటి సరఫరాలో అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.

## రైతులకు అవగాహన సదస్సు కార్యక్రమాలు నిర్వహించిన వ్యవసాయ అధికారి కె దేవదాసు

**నకరికల్లు మేజర్ న్యూస్**



నకరికల్లు మండలంలోని గుండ్ల పల్లి గ్రామంలో రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు కార్యక్రమం పై రైతులకు అవగాహన కార్యక్రమం లో మండల వ్యవసాయాధికారి కే.దేవదాస్ పాల్గొని రైతులకు రైతు విశిష్ట సంఖ్య(11 అంకెల సంఖ్య యొక్క ఉపయోగాలు సవివరంగా వివరించారు .భూమి కలిగిన ప్రతి ఒక్క రైతు తప్పనిసరిగా మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాల సిబ్బందిని సంప్రదించి ఫార్మర్ రిజిస్టర్ పోర్టల్ లో నమోదయి రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య( 11 అంకెల సంఖ్య) పొందవలసిందిగా రైతులకు తెలియపరిచారు. ఈ రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య కేంద్ర ప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న వ్యవసాయ సంక్షేమ కార్యక్రమాలకు పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ, 0 వడ్డీ పంట రుణాలు,ఈ పంట నమోదు చేయుటకు,పంట ఉత్పత్తుల్ని మద్దతు ధర కొనుగోలు చేయుటకు, 50% రాయితీపైన యంత్ర పరికరాలు సరఫరా చేయుటకు అవసరం ఉంటుందన్నారు. కావున భూమి కలిగిన ప్రతి ఒక్కరు రైతు తప్పనిసరిగా ఈ రైతు విశిష్ట గుర్తింపు సంఖ్యను పొందవలసిందిగా తెలియజేయడమైనది అన్నారు. నకరికల్లు మండలంలో మొత్తం పీఎం కిసాన్ పోర్టల్ 11561 రైతులు నమోదయి ఉండగా అందులో ఈరోజు వరకు 5241 పీఎం కిసాన్ లబ్ధిదారుల రైతులు మరియు నాన్ పిఎం కిసాన్ రైతులు 1850 రైతులు మొత్తం 7091 మంది రైతులు ఫార్మర్ రిజిస్టర్ పోర్టల్ లో రైతు సేవ కేంద్రాల సిబ్బంది ద్వారా రిజిస్టర్ అవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏ.ఈ.ఓ ఎమ్.ప్రసన్నకుమార్, గ్రామ వ్యవసాయ సహాయకులు ఎం.సంధ్యారాణి, గ్రామ సర్పంచ్ జూపల్లి మోషే, గ్రామ రెవెన్యూ అధికారి సైదా, గ్రామ నాయకులు చింతపల్లి ఫకీర్ అహ్మద్ మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## స్థానిక సమస్యల పరిష్కారానికి పెద్దపేట

### నగర కమిషనర్ పులి శ్రీనివాసులు

**గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్:**

గుంటూరు నగరంలో స్థానిక సమస్యల పరిష్కారం కోసం నగరపాలక సంస్థలో చేపట్టే డయల్ యువర్ కమిషనర్, పిజిఆర్ఎస్ లో ప్రజలు ఇస్తున్న ఆర్జీలల్లో మౌలిక వసతులకు సంబంధించి తక్షణం శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు స్పష్టం చేశారు. సోమవారం నగరపాలక సంస్థ కమిషనర్ చాంబర్ లో డయల్ యువర్ కమిషనర్, కౌన్సిల్ హాల్లో పిజిఆర్ఎస్ నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ తొలుత డయల్ యువర్ కమిషనర్ ద్వారా ప్రజల నుండి అందిన 18 ఫిర్యాదులు తీసుకొని, అధికారులతో మాట్లాడుతూ ప్రజల నుండి అందే అర్జీల్లో తక్షణం పరిష్కారం చేయగలిగినవి, కొంత సమయం తర్వాత చేయగలిగినవి వేరువేరుగా లిస్టు తయారు చేయాలన్నారు. డయల్ యువర్ కమిషనర్ కి అందిన ఆర్జీల పరిష్కారానికి విభాగాధిపతులే క్షేత్ర స్థాయి పరిశీలనకు వెళ్లాలన్నారు. అర్జీల పరిష్కార పురోగతిపై కమిషనర్ చాంబర్ కు ఎప్పటికప్పుడు నివేదిక ఇవ్వాలని ఆదేశించారు.

## వార్డ్ సచివాలయాల్లో ఆర్టీజిఎస్ డేటా బేస్ లో వివరాలు నమోదు చేసుకోండి

**గుంటూరు నగరపాలక సంస్థ, మేజర్**



రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ప్రభుత్వం నుండి పౌర సేవలతో పాటుగా సంక్షేమ పథకాలు, ఇతర ప్రయోజనాలు పొందేందుకు వార్డ్ సచివాలయాల కుటుంబాల (హౌస్ హోల్డ్) జాబితా లేదా ఆర్టీజిఎస్ డేటా బేస్ లో తమ వివరాలు తప్పనిసరిగా నమోదు చేసుకొని ఉండాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులు జిఓఎంఎస్ నం.2 (7-3-2025) మేరకు ప్రభుత్వ సేవలు, ప్రయోజనాలు పొందాలంటే హౌస్ హోల్డ్ లేదా ఆర్టీజిఎస్ డేటా బేస్ లో కుటుంబ వివరాలు నమోదు తప్పనిసరన్నారు. ఆయా పథకాల అమలు, వినతుల పరిష్కార సమయంలో కుటుంబ జాబితాలోని వివరాలు సరి పోల్చుకొన్నఅనంతరమే తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. సదరు మ్యాపింగ్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందే వారే కాకుండా ఉద్యోగులు, ఇతర వర్గాల ప్రజలు కూడా తప్పనిసరి అని, రానున్న కాలంలో రిజిస్ట్రేషన్లు, దస్తావేజుల్లో, ఇంటి పన్ను మార్పులకు, జనన, మరణ ధ్రువ పత్రాల జారీకి, పట్టాదారు పాసు పుస్తకాల వంటి వాటికి కూడా వివరాలు నమోదు అయి ఉండాలన్నారు. ఇప్పటికే వార్డ్ సచివాలయ కార్యదర్శులు హౌస్ హోల్డ్ సర్వే చేశారని, ఇంకనూ ఎవరైనా సర్వేలో కవర్ కాకుంటే అందుబాటులోని సచివాలయంలో సంప్రదించి వివరాలు నమోదు చేసుకోవాలని కోరారు.

## 27న జిఎంసి ట్రావెలర్స్ బంగ్లాలో స్టాండ్లు, టాయ్ లెట్స్ ల బహిరంగ వేలం

**గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్**



గుంటూరు నగరపాలక సంస్థ మార్కెట్లు, సైకిల్ స్టాండ్లు, టాయ్ లెట్స్ ల టెండర్, బహిరంగ వేలం ఈ నెల 27న జిఎంసి ట్రావెలర్స్ బంగ్లాలో నిర్వహిస్తామని, ఆసక్తి కల్గినవారు పాల్గొనవచ్చని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి నగరపాలక సంస్థ మార్కెట్లు, సైకిల్ స్టాండ్లు, టాయ్ లెట్స్ లకు టెండర్ మరియు బహిరంగ వేలం నిర్వహిస్తామన్నారు. ఇప్పటికే ఉన్న లీజుదారులు కూడా బకాయిలు చెల్లించి వేలంలో పాల్గొనవచ్చన్నారు. ఆసక్తి కల్గిన వారు రూ.100 చలానా చెల్లించి, జిఎంసి ప్రధాన కార్యాలయంలోని రెవెన్యూ విభాగంలో ఏ-2 గుమస్తా వద్ద నుండి టెండర్ షెడ్యూల్ పొందవచ్చున్నారు. వివరాలకు డిప్యూటీ కమిషనర్ (9849908364) వారిని సంప్రదించవచ్చున్నారు.

## గుంటూరు తూర్పులో అభివృద్ధి వికాసం

- శారదా కాలనీలో రూ.1. 79 కోట్లతో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే నసీర్ శంకుస్థాపన
- అన్ని ప్రాంతాల్లో ప్రగతి సాధనే లక్ష్యంగా పనుల నిర్వహణ



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

గుంటూరు తూర్పు నియోజకవర్గం అభివృద్ధి వికాసం వైపుగా పయనిస్తోందని, ప్రతి ప్రాంతంలో సమాన ప్రగతి సాధించే దిశగా అడుగులు వేస్తున్నామని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ అన్నారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని శారద కాలనీల 2వ లైన్ నుంచి 20వ లైన్ వరకు సీసీ రోడ్లు, డ్రెయిన్ల అభివృద్ధికి రూ. 1.79 కోట్లతో అభివృద్ధి పనులకు సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ గతంలో శారదా కాలనీలో ఎటువైపు చూసిన గుంతల, కదలని మురుగు కాలవలు, చెత్తాచెదారం కనిపించేవని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అన్ని ప్రాంతాలను సమాన స్థాయిలో అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో నివేదికలు సిద్ధం చేశామని తెలిపారు. ఈ మేరకు శారద కాలనీలోని 2వ లైను నుంచి 20వ లైను వరకు శారదా కాలనీ రూపురేఖలు మార్చబోతున్నామని పేర్కొన్నారు. ఇప్పటికే మూడు వంతెనల నిర్మాణం, బొంగరాల బీడు ప్రాంత అభివృద్ధి వంటి పనులు పూర్తి చేశామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ప్రజాప్రయోజకరమైన కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నామని, అన్ని ప్రాంతాల్లో ప్రగతి వెల్లివిరిసేలా ముందుకు వెళుతున్నామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి మేయర్ సజీల, కార్పొరేటర్ భారతి, మహంకాళి నరసింహారావు, గొల్ల ప్రభాకర్, బాజీ, ఆనంద్, కిషోర్, గౌస్, ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదుల వెల్లువ

### పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాస రావు వెల్లడి




**పల్నాడు జిల్లా క్రైమ్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజల నుండి కుటుంబ, ఆర్థిక,ఆస్తి తగాదాలు మొదలగు ఆయా సమస్యలకు సంబంధించి 80 ఫిర్యాదులు అందాయి. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా వచ్చిన ఫిర్యాదుల కు మొదటి ప్రాధాన్యత ఇచ్చి త్వరితగతిన పరిష్కరించే విధంగా తక్షణ చర్యలు చేపట్టాలని, ప్రతి ఫిర్యాదుదారుని సమస్య పట్ల శ్రద్ధ వహించి,నిర్ణీత గడువులోగా సదరు ఫిర్యాదులను పరిష్కరించడానికి కృషి చేయాలని ఎస్పీ సూచించారు. నరసరావుపేట మండలం రావిపాడు గ్రామానికి చెందిన రెడ్డి మాసు దిలీప్ కుమార్ ఓఎల్ఎక్స్ వెబ్ సైట్ నందు కెమెరా రోజువారి అద్దెకు ఇస్తానని పెట్టగా, సెప్టెంబర్ నెలలో కండ్రిక గ్రామమునకు చెందిన కసుకుర్తి సాగర్ బాబు అను అతను ఆన్లైన్ లో పరిచయమై మీ కెమెరాను నేను అద్దెకు ఇప్పిస్తాను, నేను సినిమాలకు స్క్రిప్ట్ లు రాస్తాను, నాకు జబర్దస్త్ ప్రోగ్రాం వారు కూడా తెలుసు నేను అందులో పని చేయు చున్నాను అని నమ్మబలికి మనం ఇద్దరం కలిసి యాడ్ ఏజెన్సీ పెడదాము అని నమ్మపలిగించి ఫిర్యాదు వద్ద నుండి రూ.33. లక్షలు ఆన్లైన్ చేయించుకున్నట్లు, అంతట ఫిర్యాదు మోసపోయానని తెలుసుకొని పెద్ద మనుషులను తీసుకొని అతను వద్దకు వెళ్ళగా పెద్ద మనుషుల సమక్షంలో డబ్బులు తీసుకున్నానని నెలకు 50 వేల రూపాయల చొప్పున ఇస్తానని ఒప్పుకొని ఇప్పటివరకు ఒక్క పైసా ఇవ్వకుండా తిరిగి ఫిర్యాదు మీద ఎస్సీ ఎస్టీ కేసు పెడతానని బెదిరిస్తున్నందుకు గాను ఎస్పీ ని కలిసే అర్జీ ఇవ్వటం జరిగింది. ఫ్యామిలీ అపురం మండలం కారుమంచి గ్రామానికి చెందిన బహునాదం శేషమ్మ పెద్ద కుమారుడు అయిన వీరబ్రహ్మం ఫిర్యాదు వద్ద నుండి బంగారం తీసుకొని ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నట్లు, బంగారం (నానుతాడు, తాళిబొట్లు, ఉంగరం, బాసికాలు, పట్టీలు) గురించి అడగగా ఆగి వచ్చి ఫిర్యాదిని ఇబ్బందికి గురి చేస్తున్నందుకు గాను ఎస్పీ ని కలిసి ఇవ్వడం జరిగింది. నరసరావుపేట మండలం అల్లూరి వారి పాలెం గ్రామానికి చెందిన బొడ్డపాటి వెంకటేశ్వరరావు నరసరావుపేట లోని ఒక చిన్న ఫైనాన్స్ కంపెనీ నందు నిరుద్యోగ పనిచేస్తున్నట్లు, హెచ్డిఎఫ్సి బ్యాంక్ నుండి క్రెడిట్ కార్డు వద్దు అన్న రోజు కాల్ చేస్తున్నట్లు, ఈనెల 21వ తేదీ ఒక అజ్ఞాత వ్యక్తి హెచ్డిఎఫ్సి బ్యాంకు క్రెడిట్ కార్డు నుండి కాల్ చేస్తున్నట్లు చెప్పగా ఆ కాల్ కట్ చేసినట్లు, తరువాత ఫిర్యాదు వాట్సాప్ కు ఒక లింక్ పెట్టగా తెలియక ఆ లింక్ నొక్కినట్లు, ఆ తర్వాత ఫిర్యాదు ఫోను ఆ అజ్ఞాత వ్యక్తి కంట్రోల్ లోకి తీసుకొని ఫిర్యాది బ్యాంకు ఆప్ ద్వారా నగదు లావాదేవీలు చేసినందుకు గాను సైబర్ క్రైమ్ ద్వారా ఎఫ్ఐఆర్ నమోదు చేయవలసిందిగా ఎస్పీ ని కలిసి ఫిర్యాదు ఇవ్వడం జరిగింది. దాచేపల్లి మండలం ఇరుకపల్లి గ్రామానికి చెందిన అక్కెనపల్లి అంజలి వ్యవసాయ పనుల నిమిత్తం జంగిలి నరసింహారావు వద్ద నాలుగు లక్షల రూపాయల పురుగు మందులు అప్పు తీసుకున్నట్లు, అందులో మూడు లక్షల రూపాయలు చెల్లించి మిగిలిన లక్ష రూపాయలు జంగిలి నరసింహారావు పార్ట్నర్ అయిన జంగిలి వెంకటేశ్వర్లు కు ఇవ్వమనట్లు, అయితే ప్రస్తుతం జంగిలి నరసింహారావు 4 లక్షలకు వడ్డీ కట్టమని ఫిర్యాదు ని వేధిస్తూ మద్యం తాగి వచ్చి అసభ్యకర పదజాలంతో దూషిస్తున్నందుకు గాను ఎస్పీ ని కలిసి ఫిర్యాదు ఇవ్వడం జరిగింది. వినుకొండ పట్టణమునకు చెందిన భీముని వెంకట్రావుకు 2019వ సంవత్సరంలో వాంకడావత్ వసంతరావు నాయక్ అను వ్యక్తి ఎంపీడీవో గా పరిచయం అయినట్లు, ప్రస్తుతం ప్రకాశం జిల్లా పుల్లల చెరువు మండలం నందు పనిచేస్తున్నట్లు నమ్మబలికి ఫిర్యాదు మరదలు కుమారుడైన చింత దానయ్య కు ఉద్యోగం ఇప్పిస్తామని దానికి గాను సుమారు రూ.20, లక్షలు- వరకు ఖర్చు అవుతుందని, ఆ డబ్బులు కనుక తనకు ఇచ్చినట్లయితే పంచాయతీరాజ్ డిపార్ట్మెంట్ నందు ఉద్యోగం వస్తుందని, ముందు డబ్బులు ఇస్తేనే నేను ప్రిన్సిపల్ సెక్రెటరీ దగ్గర నుండి కలెక్టర్ గారి దాకా డబ్బులు ఇచ్చుకుంటూ రావాలని ఆ తర్వాత ఉద్యోగం వస్తుందని రూ 20, లక్షలు తీసుకున్నట్లు, ఇప్పటికి నాలుగు సంవత్సరాలు అయిననూ ఉద్యోగం ఇప్పించకుండా మరియు డబ్బులు ఇవ్వకుండా మోసం చేసి డబ్బులు అడిగితే చంపుతానని బెదిరిస్తున్నందుకు గాను తగిన న్యాయం చేయవలసిందిగా వచ్చి ఎస్పీ కి అర్జీ ఇవ్వటం జరిగింది. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన వారి ఫిర్యాదులను రాసి పెట్టడంలో పోలీస్ సిబ్బంది సహాయ సహకారాలు అందించారు మరియు దూర ప్రాంతాల నుండి వచ్చే వారి కొరకు భోజన సదుపాయాలు ఏర్పాటు చేశారు.


## విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్య

అక్షరానికి నైతికతను అద్ది దేశవ్యాప్తంగా 23 ఎడిషన్లతో సామాజిక న్యాయం వైపు మళ్ళించే యజ్ఞం "నేటి దినపత్రిక సూర్య" చేపట్టింది, అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ యజ్ఞంలో "నేటి దినపత్రిక సూర్య" అక్షర సైనికులను మరి కొంత మందిని నియమించుకోవాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా పల్నాడు, గుంటూరు జిల్లాలలో ఖాళీగా ఉన్న మండలాలకు విలేకరులకు నియమించుకోవదలిచాము. కావలెను. ఆసక్తిగల వారు ఈ క్రింది మండలాలకు ఈ నెల 31వ తేదీలోగా ఇంటర్వ్యూకి ఈ క్రింది అడ్రస్సులో సంప్రదించగలరు.

1.తాడికొండ, 2. తుళ్ళూరు, 3. మేడికొండూరు, 4. ఫిరంగిపురం, 5. ప్రత్తిపాడు, 6. పెదనందిపాడు, 7. కాకుమాను, 8.వట్టిచెరుకూరు, 9.అమరావతి, 10.గుంటూరు రూరల్, 11.గుంటూరు జిల్లాపరిషత్, 12. దాచేపల్లి, 13. బొల్లాపలి, 14. పెదకూరపాడు, 15. పొన్నూరు

పి. బాలు (చిన కొండయ్య)
బ్యూరో ఇన్చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా. సెల్ : 9705554777

జిల్లా ఇన్చార్జిలు : జి.శ్రీనివాసరావు సెల్ : 9959426987 ఆర్.డి.నాయక్ సెల్ : 8897455466

ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రాంతీయ కార్యాలయం, 9/1, అరండల్‌పేట, గుంటూరు.



## నేటి దినపత్రిక సూర్య కుటుంబ సభ్యులు

నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com

"నేటి దినపత్రి సూర్య" ను ఆదరిస్తున్న గుంటూరు, పల్నాడు జిల్లాల్లోని విశేష పాఠకులు, అధికారులు, రాజకీయ నాయకులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం... ఏదైనా వార్తలు, ప్రకటనలు, యాడ్స్, క్లాసిఫైడ్స్, లీగల్ నోటీసులు ఇలాంటి ప్రకటనలను మా ఈ క్రింది పాత్రికేయులకు తెలియజేయగలరు. సరసమైన ధరలకు యాడ్స్ పబ్లిష్ చేయబడును. మా పత్రికలో పనిచేస్తున్న పాత్రికేయ బృందం.

పి. బాలు (చిన కొండయ్య) – బ్యూరో ఇన్చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా. సెల్ : 9705554777
జి.శ్రీనివాసరావు – గుంటూరు జిల్లా ఇన్చార్జి సెల్ : 9959426987
ఆర్.ధాపుర్య నాయక్ (సూర్య ఆర్.డి.) – స్టాఫ్ రిపోర్టర్, గుంటూరు జిల్లా. సెల్ : 8897455466
ఎం.ఏడుకొండలు – సత్తెనపల్లి ఆర్.సి. ఇన్చార్జి సెల్ : 9030880455
జి.హిరణ్మాయి (కన్నల్) – నరసరావుపేట ఆర్సి ఇన్చార్జి జిల్లా క్రైమ్ రిపోర్టర్
చెట్టిపోగు కాశి – దాచేపల్లి రిపోర్టర్ సెల్ : 9963343327
శేషగిరి రాజు – మాచర్ల ఆర్సీ ఇన్చార్జి సెల్ : 8341408201
వై.ఏసుబాబు – గురజాల ఆర్సీ ఇన్చార్జి సెల్ : 9701250872
బి.పూర్ణచంద్రరావు – సత్తెనపల్లి రిపోర్టర్ సెల్ : 9866246951
చెవుల రంగారావు – మెడికల్ రిపోర్టర్, గుంటూరు సెల్ : 9490544635
యం.కృష్ణ – మంగళగిరి ఆర్సి ఇన్చార్జి సెల్ : 9393309149
వి.రవికుమార్ – తెనాలి ఆర్సి ఇన్చార్జి సెల్ : 99083 38200
డి. చైతన్య – వినుకొండ ఆర్సి ఇన్చార్జి సెల్ : 9381968453
జి.ఏలియా – ముప్పాళ్ళ రిపోర్టర్ సెల్ : 9392231959
వి.వెంకటరెడ్డి – బొల్లాపల్లి రిపోర్టర్ సెల్ : 80191 99991
బి.సాంబశివరావు – రాజుపాలెం రిపోర్టర్ సెల్ : 9949382676
రమేష్ – దుగ్గిరాల రిపోర్టర్ సెల్ : 9866782780
ఎస్.వెంకటేశ్వర్లు – పెదకాకాని రిపోర్టర్ సెల్ : 9948175840
కె.నాగరాజు – రిపోర్టర్, గుంటూరు సెల్ : 7799881000
డి.రమేష్ – ఈపూరు రిపోర్టర్ సెల్ : 9110734898
పి.లక్ష్మీనారాయణ – నూజెండ్ల రిపోర్టర్ సెల్ : 9666474953
ఎస్.కె. రవూఫ్ – శావల్యాపురం రిపోర్టర్ సెల్ : 7989434737
అక్కిరెడ్డి – నరసరావుపేట మెడికల్ రిపోర్టర్ సెల్ : 9849134987
పి.మణికంఠ – మాచర్లటౌన్ రిపోర్టర్ సెల్ : 7013169885
ఎస్.డి.మహబూబ్ – మాచర్ల క్రైం రిపోర్టర్ సెల్ : 9989124898
పి.వెంకటేశ్వర్లు – దుర్గి రిపోర్టర్ సెల్ : 8185815858
టి.శ్రీకాంత్ – వెల్దుర్తి రిపోర్టర్ సెల్ : 9912818723
ఎస్.విజయభాస్కర్ – గుంటూరు రిపోర్టర్ సెల్ : 9440822538
షేక్ నాగూర్ – నకరికల్లు రిపోర్టర్ సెల్ : 98489 26300
ఎం.కోటేశ్వరరావు – మాచవరం రిపోర్టర్ సెల్ : 6303775169
డి.మల్లికార్జునరావు – యడ్లపాడు రిపోర్టర్ సెల్ : 8309237441
పి.ఆనంద్ – వినుకొండ రూరల్ రిపోర్టర్ సెల్ : 8125125239
నాగరాజు – మంగళగిరి టౌన్ రిపోర్టర్ సెల్ : 9032258913
రమేష్ – నరసరావుపేట రూరల్ రిపోర్టర్ సెల్ : 7075942600
తేళ్ల రవీంద్రబాబు – గుంటూరు రిపోర్టర్ సెల్ : 7396234032

"నేటి దినపత్రిక సూర్య"
ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యాలయం. 9/1, అరండల్‌పేట, గుంటూరు.